The First Telugu Bi-weekly n Andhr Desa Theon T N p
for H. E. H The N am Domi

గోలకొండ పత్రిక

ప్రతి సోమ గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు (దక్కన్)

సం॥ చందా రూ
అర్ధ ,, ,, ౩ ౧౦ ౦
విడి ప్రతిక ౦-౧-౮

GOLKONDA PATRIKA

HYDERABAD Dn) MONDAY 8 1-1934

వా ము
ప్రాతపత్రిక కోరినచొ
వెలకు పరిమితి లేదు

సంపుటము ౭ | శా.శ. ౧౮౫౫ శ్రీముఖనామసం॥ పుష్య బ॥ ౯ సోమవారము ౮-౧ ౧౯౩౪ | సంచిక ౯౫

కాశ్మీరమును పుకారు అసత్యము

బ్రిటిషువారికి శ్రీనగరము అక్కరలేదు

ఇప్పుడు కాశ్మీరమహారాజుగారును ఇండియా రాజప్రతినిధియగు లార్డువిలింగ్డనుగారును కలకత్తాలో కాశ్మీరసంస్థానము ముఖ్యపట్టణమగు శ్రీనగరమును ఇండియా ప్రభుత్వము తీసుకొని దానికి బదులుగా నయల్ కోటను కాశ్మీర ప్రభుత్వమునకు ఇచ్చివేయు విషయమై ఆలోచించుచున్నారని డెయిలీహెరాల్డుపత్రిక ప్రకటించినది. ఇండియా ప్రభుత్వమువారు శ్రీనగరములో సైన్యస్థానమేర్పరుపమని అక్కడనుండి పరిపాలనశాస్త్రములో గలభాలను జరుగనీయకుండ గమనించుటకై అవకాశము కోరుచున్నారట. శ్రీ సెన్సు అసోసియేటెడు ప్రెస్సులు ఈవిషయమై ప్రభుత్వాధికారులను విచారించి డెయిలిహెరాల్డువార్త అంతయు నిరాధారమనియు అసత్యమనియు ప్రకటించుచున్నవి.

అసెంబ్లీలో బరారుపై ప్రశ్న పరంపర

ప్రభుత్వ సభ్యునికి ఊపిరి ఆడనీయకుండుట

ముఖ్యమైనదానికి జవాబులేదు

లార్డు విల్లింగ్డన్ వైస్రాయి బహద్దరుగారు హైదరాబాదులో విందుసందర్భమున ఇచ్చిన ఉపన్యాసమునందు బరారు సమస్యనుగూర్చి ముచ్చటించియుండుట మా పత్రికా పాఠకులకు తెలిసిన విషయమే. తరువాత బరారుసమస్యను గూర్చి గొప్పచర్చ ప్రారంభమయినది. ఈవిషయములో ఢిల్లీ భారత శాసనసభ (లెజిస్లేటివు అసెంబ్లీ) లో అడిగిన ప్రశ్నలను సూక్ష్మముగా గోలకొండ పత్రిక సంపుటం ౭ సంచిక ౫౯ లో వివరించియున్నాము. ఇప్పుడు పూర్తి వివరములు దొరకినవి. వాటిని ఈక్రింద వివరించుచున్నాము (ఇవి లెజిస్లేటివు ఎసెంబ్లీ డిబేట్సు" సంపుటము ౭ సంచిక ౧౧ నందు ప్రకటితమయినవి (౫-౧౨-౧౯౩౩)

ప్రశ్నోత్తరములు

మిస్టరు యస్ జి జోగ్ (బరారు ప్రతినిధి)

[ఏ] ఇప్పుడు ఆలోచనలోనున్న ఫెడరేషన్ క్రింద బరారుకు సంబంధించిన ముఖ్యసమస్యను గూర్చి నడచుచున్న రాయబారముల యొక్క జయప్రదమగు ముగింపులనుగూర్చి ఈమధ్య హైదరాబాదును సందర్శించిన సందర్భములో హిజ్ఎక్సలెన్సీ వైస్రాయిగారు ఒక ప్రకటన గావించియుండుట నిజమేనా?

[బి] బరారుఅని తెలియబడు ప్రదేశమును గూర్చి హిజ్ ఎగ్జాల్టెడు హైనెస్ నిజాముగారు ఫెడరేషన్ ఏర్పడిన ఫెడరేషనులో మధ్యరాష్ట్రముతో బరారును చేర్చుటకు అంగీకారము నొసంగియుండుట నిజమేనా?

[సి] ఏర్పాటునుగూర్చి హిజ్ఎక్సలెన్సీ వైస్రాయిగారు పూర్తివివరములు ఇవ్వకుండా ఉండియుండుట నిజమేనా?

[డి] ఈవిషయములో చేయదలచుకొన్న ఏర్పాట్లయొక్క పూర్తి వివరములను ఇచ్చుచు ఒక ప్రకటన దయచేసి చేయుదురా?

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తర్ (లా మెంబరు)

[ఏ] అవును

[బి] ౧౯౩౩ నవంబరు ౨౫ వ తారీఖున హైదరాబాదులో జరిగిన ఉపన్యాసమునందు హిజ్ ఎక్సలెన్సీ గారు చేసిన ప్రకటనముయొక్క షరతులను చూడుడు. గాక

[సి] అవును

[డి] హిజ్ఎక్సలెన్సీగారిప్రకటనములోని షరతుల [illegible] వివరించుటకు ఈసమయమున ఇండియా గవర్నమెంటువారు ప్రయత్నించలేరు

మిస్టరు యస్ జి జోగ్ —— షరతులు నిష్కర్షగా నిశ్చయింపబడినవేమో గవర్నమెంటువారు ప్రకటనము చేయదలచుకొనలేదో లేక అవియింకా నిశ్చయింపబడకున్నవో నాకు తెలుపగలరా?

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తర్ —— హైదరాబాదు ఉపన్యాసమునందు హిజ్ఎక్సలెన్సీగారు ఇది వరకే మాట్లాడినదానికంటె మించి ప్రకటనము గావింపలేనని నేను చెప్పినజవాబే [illegible]

మిస్టరు బి దాస్ —— [illegible] హిజ్ఎగ్జాల్టెడు హైనెస్ నిజాముగారి రాచరికమును ఒప్పుకొనుటనుగూర్చి ప్రకటించినదానినిబట్టి నా గౌరవమిత్రుడగు మిస్టరు జోగ్ గారు భావి కాలములో శాసనసభనున్న నిజాముగారి శాసనసభనున్న [illegible]

ది ఆనరబుల్ ప్రజేంద్రమిత్తర్ —— [illegible] మిస్టర్ జోగ్ గారి [illegible] నాకు తెలియదు

మిస్టర్ కె సి నియోగి —— ఈవిషయములో హిజ్ఎక్సలెన్సీగారి ఉపన్యాసమునకు వార్తాపత్రికలలోనివారు [illegible] అనుమానమేర్పడినదా? [illegible] ఒక ప్రెస్సు కమ్యూనిక్కును ప్రకటించు విషయమును గూర్చి గవర్నమెంటువారు ఆలోచించెదరా

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తరు —— [illegible]

మిస్టర్ యస్ [illegible] —— ఈ ఏర్పాటులో బరారుప్రజలకు కూడా [illegible] సంబంధము కలిగియున్నారనుట నిజమా కాదా?

ది ఆనరబుల్ ప్రజేంద్రమిత్తరు —— వారు కలిగియున్నారని చెప్పుటకు సాహసించెదను.

మిస్టర్ యస్. జి జోగ్ —— హిజ్ ఎగ్జాల్టెడు హైనెస్ నిజాముగారి సంతృప్తి అవసరమైనట్లుగనే బరారు ప్రజలయొక్కయు, ఇతర సంబంధములు కల వారియొక్కయు సంతృప్తికూడా అవసరమని ఇండియా గవర్నమెంటువారికి తెలియునా?

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తర్ —— నా ఆనరబుల్ మిత్రునితో భేదించుటకు నాకు కారణము గనుపించదు. బరారు ప్రజలకు మిక్కిలి సంబంధించిన విషయమే

మిస్టర్ యస్ సి మిత్ర —— హిందూ ప్రజలకు కూడా

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తరు —— నేను సభవారికి జ్ఞాపకము చేయుచున్నాను. హిజ్ఎక్సలెన్సీగారు మూడు విషయములనుగూర్చి నిష్కర్షగా ప్రకటనము చేసియున్నారు. ఒకటి బరారుమీద నిజాముగారి రాచరికము రెండు పరిపాలనా వ్యవహారములకొరకు బరారు మధ్యరాష్ట్రములో చేర్చబడును. మూడు ఫెడరేషనులో మధ్యరాష్ట్రముతో చేర్చబడును. మూడు ఫెడరేషనులో మధ్యరాష్ట్రమున్ను బరారున్ను ఒకరాష్ట్రముగా నుండును. ఈమూడు విషయములను మించి హిజ్ ఎక్సలెన్సీగారి యుపన్యాసమునందు లేని ఎట్టిదైన యితర వివరములను నేనివ్వజాలనని బాగా స్పష్టపరచియున్నాను

మిస్టరు కె ఎ తంపన్ —— బరారుప్రజలు బ్రిటిషుపౌరులుగా ఇష్టపడుదురా? లేక నిజాముగారి పౌరులగుదురా?

రాజాబహద్దరు కృష్ణమాచారియర్ —— వారెప్పుడును బ్రిటిషుపౌరులై యుండలేదు

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తర్ —— బరారుప్రజలు సూటిగా హిజ్ ఎగ్జాల్టెడు హైనెస్ నిజాముగారి పౌరులయియున్నారు. వారు బ్రిటిషుపౌరులుగారు. అయితే హిజ్ ఎగ్జాల్టెడు హైనెసు నిజాముగారు బ్రిటిషు గవర్నమెంటువారితో చేసికొన్న ఒక సంధిపత్రమును కలిగియున్నారు. దానిప్రకారము [illegible] అధిపత్యము హిజ్ మెజస్టీ రాజుగారిలో నున్నది

మిస్టరు కె పి తంపన్ —— బరారుప్రజలు ఇప్పటికి హిజ్ ఎగ్జాల్టెడు నిజాముగారి పౌరులని ఆనరబుల్ మిత్రుడు చెప్పినట్లు నేను గ్రహింపవచ్చునా?

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తర్ —— హిజ్ మెజస్టీగారి యాధిపత్యముక్రింద హిజ్ ఎగ్జాల్టెడు హైనెసు నిజాముగారి రాచరికము బరారుమీద సాగుచుండుననే విషయమునుబట్టి ఆనరబుల్ మిత్రుడు తనకుతోచిన సారాంశమును తీసికొనవచ్చును

మిస్టరు యస్ జి జోగ్ —— అయ్యా ఇప్పటివిషయమునకు సంబంధించిన వివరములనుగూర్చి బరారు ప్రతినిధి ముందుగనే తనయభిప్రాయములను వెల్లడించుటకు అవకాశము కలిగియుండునేమో నేను తెలిసికొనవచ్చునా?

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తర్ —— దానినిగూర్చి నేను ఏమియు తెలుపలేను

మిస్టరు బి వి జాధవు —— బరారు మధ్యరాష్ట్రముగా ఫెడరేషనులో నుండునని గౌరవనీయు సభ్యులు కావించుచు [illegible] ప్రత్యేక రాష్ట్రముగా నుండదని నేను భావించినది సరియా?

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్ర మిత్తర్ —— హిజ్ ఎక్సలెన్సీ ప్రసంగమునుబట్టి అట్లే తెలియుచున్నది

మిస్టర్ కె స నియోగి —— హిజ్ఎగ్జాల్టెడు హైనెసు నిజాంగారు [illegible] ఫెడరేషనులో బరారు [illegible] సమ్మతించినారని నేను గ్రహింపవచ్చునా?

ది ఆనరబుల్ ప్రజేంద్రమిత్తర్ —— ఫెడరేషనులో బరారు మధ్యరాష్ట్రముతో కలుపబడుననియు అవిరెండుకలిసి ఒకరాష్ట్రమగునని హిజ్ ఎక్సలెన్సీగారి ప్రసంగమునుబట్టి తేలుచున్నది

మిస్టర్ కె సి నియోగి —— ఫెడరేషనులో బరారు ఒకభాగముగుటకు హిజ్ ఎగ్జాల్టెడు హైనెసు నిజాముగారు సమ్మతించిన విషయమును గూర్చియే నేను మాట్లాడుచున్నాను

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తర్ —— [illegible]

సర్ కోవాస్జీ జహంగీరు —— అయ్యా నేనుసభ సూచనను గ్రహించుచున్నాను [illegible] ఏమయిన ప్రశ్నలను గూర్చి ఒక ప్రకటన [illegible] గావించబడుచున్నది [illegible] ఈసభ కాలపరిమితి కూడా లేక [illegible] అనధికార సభ్యుల విరామములేని ప్రశ్నలు [illegible] అని ది ఆనరబుల్ సభానాయకుడు భావించుచున్నాడా

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తర్ —— నా మిత్రుడగు సర్ కోవాస్జీ జహంగీరుగారు ఏ ప్రకటనను గూర్చి సూచించుచున్నారో నాకు తెలియుటలేదు. క్రొత్త రాజ్యాంగమునందు బరారు స్థానమునుగూర్చియే యైనచో హిజ్ ఎక్సలెన్సీ వైస్రాయిగారు తమ నిశ్చయమును వక్కాణించినారు. ఈసభా మందిరమున అది వ్యక్తమైయున్నది. ఏ యన నేను చెప్పినట్లు వార్తాపత్రికలలోని రిపోర్టు సాక్ష్యము కాదు ఇంకేమి సమాచారముగా వచ్చునో నాకు తెలియదు. హిజ్ ఎగ్జాల్టెడు హైనెసు నిజాంగారితో గావించిన ఏర్పాట్ల వివరములనుగూర్చియే యైనయెడల చివరలో చెప్పవలెను కారణము ఈ సమయమున ఆవివరము లోకి దిగజాలను

సర్ కోవాస్జీ జహంగీరు —— అయ్యా! హిజ్ ఎక్సలెన్సీ వైస్రాయిగారు ఇండియా గవర్నమెంటు సభాసభ్యులని నేననుకొనెదను. ఇండియా గవర్నమెంటుయొక్క ఒకసభ్యునిచే ఒక ప్రకటనము గావింపబడినట్లయితే అప్రకటనవార్తాపత్రికల రిపోర్టునుబట్టి తెలిసికొనుట లేక వినుటయు ఆ రిపోర్టులు సరియైనవనియు మాకు చెప్పుటయు, ఈసభవారి గత్యంతరములు కాకుండదని నేను భావించెదను. మేము దానిని అనేక పత్రికలలో చదివియుండవచ్చును. అనేకపత్రికలు అనేక విధములుగా ప్రకటించియుండవచ్చును. సరిమాత్రమే విషయముగా సభానాయకుడు గారినడుగుచున్నాను. ఈసభలో అట్టి ప్రకటనమే గావించి సవివరముగా అవసరమైన ఈవిషయమునుగూర్చి చర్చించుటకై ఒకదినమును గొరుటకు అవకాశము కల్పించుట సాధ్యము కాకుండునా? వార్తాపత్రికలలో ప్రకటనమును ఊరక చదివినాము. ఈసభవారి దానిమీద అధికార రీత్యా అది పెట్టబడలేదు. ఇదియొక సీరియస్ విషయము. [illegible] ఈసభలో అనేకసార్లు యిదివరకే చర్చించబడినంతటి గొప్ప ప్రాముఖ్యమయినది. ఈసిరియస్ విషయమునుగూర్చియే నేను వాదించుచున్నాను

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తర్ —— వివాదాస్పద విషయముగా దీనికి నాజవాబేమనగా ఈసభలో చర్చించుటకు ఇదితగిన విషయముకాదు. హిజ్ మెజస్టీగారి గవర్నమెంటు హిజ్ఎగ్జాల్టెడు హైనెసు నిజాంగార్ల మధ్య నిర్ణయము గావలసిన విషయమిది. అందుచే ఈ సభకు ఏంతమాత్రము సంబంధములేని బయటి వ్యవహారము. హిజ్ఎక్సలెన్సీ వైస్రాయిగారు ఈనిర్ణయ విషయమునుగూర్చి ఆలోచనముచ్చటించినప్పుడు వారు సరియైన స్థలమునందే ముచ్చటించియున్నారు. ఈసభకు సంబంధించని నిర్ణయమునుగూర్చి ఈసభలో ప్రకటనము గావించుటవారుగాని ఇండియా గవర్నమెంటు ఏ సభ్యునకుగాని మిక్కిలి అసంభావ్యము

సర్ కోవాస్జీ జహంగీరు —— ఇండియా గవర్నమెంటు దేశీయ రాష్ట్రములు మధ్యరాష్ట్రములో నొకభాగముగానుండి ఇప్పుడు పూర్తిగా ఫెడరేషనులో చేరనున్నదనుటచేత బరారుప్రజలు అనుమానపక్షము తీసుకున్న సందర్భమున ఇండియాలో నున్నారను విషయము గౌరవనీయ సభ్యుడు మరచినట్లున్నది. జ్ఞాపకము చేయవచ్చునా? ఈసభకును ఫెడరేషనునకును ఏమీ సంబంధము లేదా! ఫెడరేషనుగూర్చిగాని రాజ్యాంగ సమస్యలనుగూర్చిగాని ఈసభ తన యభిప్రాయమును ఎన్నడును వెల్లడించియుండలేదా? ఈప్రకటనము ఈసమస్య ఇండియా అంతటికిని సంబంధించిన రాజ్యాంగ సమస్య కాదేమో ది ఆనరబుల్ సభానాయకుడుగారిని అడుగవచ్చునా?

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తర్ —— జవాబు సులభమైనది రాజకీయ సమస్యగా దీనికి రెండు పక్షములుమాత్రమే కలవు. మూడవపక్షము లేకపోవు. అవి రెండును ఏవనగా ఒక వైపున హిజ్ఎగ్జాల్టెడు హైనెసు నిజాంగారు. దీనికి మూడు పక్షములవారున్నారను గౌరవనీయ సభ్యుని నిర్వచనమును నేనంగీకరించను

సర్ కోవాస్జీజహాంగీరు —— ఫెడరేషనులోనికిపరుగు చలెనో ఎవరు రాదలెనో అను విషయముతో ఇండియాకు సంబంధములేదని యీ గౌరవనీయసభ్యుని భావము. ఈ ఓటింగుకు ప్రత్యేకము బరారు ఫెడరేషనులోనికి వచ్చునా లేదా? అట్టి ముఖ్యవిషయములో ఫెడరేషనులో ఎట్లేర్పాటుగావలెనో ఇండియా అంతటికిని అక్కరయగు విషయము కాదా!

ది ఆనరబుల్ సర్ ప్రజేంద్రమిత్తర్ —— ఇండియా సంబంధించిన దీనితో తెలియజేసిన [illegible] ఇండియా ఒక [illegible] నిర్ణయమును [illegible] బ్రిటిషు ఇండియా [illegible] ఇండియాకు [illegible] సంబంధములేదని [illegible]

సర్ కోవాస్జీ జహాంగీరు ఈ ఫెడరేషను నిర్మాణమునందున్న, లేక ఈ ఫెడరేషనులో ఏదేని చేరవలసియుండునటుకున్న సంస్థను ఇండియాను మాటాడు నధికారము లేదనిన్ని మేము ఊరక వాగవచ్చుననిన్ని, మాకు ఫలప్రదమగు అభిప్రాయమిచ్చు నధికారము లేదనిన్ని గౌరవనీయ సభ్యుడు చెప్పినదానికి అర్థముగునా? అట్లేయైన యెడల మేము ఊరక వాగవచ్చును, మా అభిప్రాయములను మాత్రము వెల్లడింపవచ్చును కాని, మామాటలు పాటింపునను రావు అనుటయే నిబంధనల పరిస్థితి అయినచో ది ఆనరబుల్ సభ్యునితోనే నేకీభవించెదను కాని ఫెడరేషను సమస్యలనుగూర్చి యీ సభ చర్చించియున్నదని ఆనరబుల్ సభ్యుడు చెప్పుచున్న యెడల, అప్పుడు గవర్నమెంటువారు దేశీయరాష్ట్రములతో చేయుట నిర్ణయమునందెనను, అంగుమూలకముగా ఫెడరేషను స్థితికి ముఖ్యమైన మార్పు గలుగుచున్నచో, ఈసభకు అక్కరలేదాయని నేనడుగుచున్నాను

ది ఆనరబుల్ సర్ వ్రజేంద్రమిత్తర్. ఆ ప్రశ్నకు నేను జవాబు ఇచ్చియున్నాను ఈవిషయములో ఈసభకు అక్కరయున్నది

సర్ కోవాస్జీ జహాంగీరు: "అక్కర" అనగా ఆనరబుల్ సభ్యుని అర్థమేమి?

ఆనరబుల్ సర్ వ్రజేంద్రమిత్తర్. అది ఆనరబుల్ సభ్యుని వచనము, మిస్టరు జోసుగారి ప్రశ్నలకు నాజవాబులు ఇచ్చినాను నా జవాబు పూర్తియైనది కాదు ఏలయన, సమస్యయొక్క నిజోలాకారమునుగూర్చియే అది సంబంధించియున్నది వివరములనుగూర్చి సంబంధించినంతవరకు, అవియెవ్వియో యీ సభవారికీసమయమున తెలుపు స్థితిలో లేను

సర్ కోవాస్జీ జహాంగీరు. ఆ నిజాలాకారముల తో యీసభ ఏకీభవించనియెడల, ఫెడరేషనులోనికి బరారు వచ్చుట కది యిష్టపడనియెడల, అప్పుడుదాని విషయమేమి?

ఆనరబుల్ సర్ వ్రజేంద్రమిత్తర్. యీసభ ఏకీభవించనియెడల ఏకీభవించను దానికంతటితో సరి.

సర్ కోవాస్జీ జహాంగీరు: కొబట్టి యీసభ ఏకీభవించనియెడల, యీసభకు ఇంక మాటాడు నధికారము లేదు అదియేనా పరిస్థితి?

ది ఆనరబుల్ సర్ వ్రజేంద్రమిత్తర్: నిబంధనల పరిస్థితి ఏమనగా, యీసభ ఏకీభవించనియెడల ఏకీభవించదు యీ నిర్ణయమునకు సంబంధించిన పక్షము దిమీద తనయభిప్రాయమును మోపజాలదు

మిస్టరు యస్. జి. జోగ్: నేడు యీసభారంగమున ఆనరబుల్ సభ్యుడు ప్రదర్శించుచున్న వైఖరి ఇంతవరకు ఇండియా గవర్నమెంటువారు ఎన్నడు ప్రదర్శించి యుండలేదని ఆనరబుల్ సభ్యునకు జ్ఞాపకము చేయవచ్చునా? (ప్రతిపక్ష స్థానములనుండి వినుడు వినుడు కేకలు, చప్పట్లు)

ది ఆనరబుల్ సర్ వ్రజేంద్రమిత్తర్: నాప్రశ్నయేమో తెలియలేదు చప్పట్లున్ను, "వినుడు వినుడు" అనుట కర్థమున్ను అంతకంటె తెలియుటలేదు నేను ప్రదర్శించు వైఖరి ఎట్టిది? హిజ్ మెజస్టీ గవర్నమెంటు, హిజ్ ఎగ్జాల్టెడు హైనెసు నిజాంగార్లకున్ను మధ్యచేయబడిన నిర్ణయవిషయ మిచ్చుట చున్నది ఇది యీసభయొక్క ఆశయములకు వెలుపలిది

మిస్టర్ యస్. జి. జోగ్: అది నిజమైన పద్ధతి కాదు

ది ఆనరబుల్ సర్ వ్రజేంద్రమిత్తర్ యీ సభకు ముఖ్యముగా అక్కరకలిగి యున్నప్పటికిన్ని, యీనిర్ణయములో యీసభకు బలవంతపరచు నధికారము లేదు

(సశేషము)

బరారుపై నిజాంగారి కెట్టి యధికారము?

వివరములకై అసెంబ్లీలో ప్రశ్న

క్రొత్తఢిల్లీ రెజిస్లేటివ్ అసెంబ్లీలో నేషనలిస్టుపక్ష నాయకుడగు కపర్దిగారు వైస్రాయిగారు గతడిసంబరు ౧ వ తేదినాడు హైదరాబాదు (దక్కను) లో చేసిన ప్రకటన ననుసరించి బరారుపై మ. ఘ. వ. నిజాంప్రభువుగారి కెట్టివిధమగు నధికారముండును అనువిషయమున వివరములు తెలుపవలసినదని ఇండియాప్రభుత్వమును గోరునట్టి తీర్మానమును నొకదానిని ప్రవేశపెట్టుటకు నోటీసు నిచ్చినారు.

పల్లెటూరి ప్రజలనివేదనము

కొత్తకొండ దేవళమునకు కమేటికై శిఫారసు

తహసీల్దారుగారు జిల్లాఅధికారికి పంపుట

గోలకొండపత్రిక విషయములను తెలిసికొనుట

[ఒక విలేఖరి]

వేలేరు ౩౦-౩-౪౩ —

గోలకొండపత్రిక [౧౭] వ సంపుటము [౧౬-౧౭] వ సంచికలలోని కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవాలయవిషయములను పత్రికాముఖమున పాఠకులెల్లరు నెరింగియేయున్నారు శ్రీ స్వామివారి దేవాలయవిషయమై శ్రీవీరభద్ర గ్రంథాలయ కార్యదర్శియగు మ, శ్రీ చౌదరి విశ్వేశ్వరరావుగారును, మ శ్రీ గుండ్లవరపు జగన్నాథరావు, జమీందారుగారును ఇంకకొందరు మహాశయులు తగుశ్రద్ధతో పాటుబడుచున్నారు ఆలీజనాబు తహసీలుదారుసాహెబు తా॥ హుజూరాబాదు గారు చ ౨౨ బహిమను ౧౩౫౨ ఫస్లి మల్లంపెల్లినుండి ములుకనూరుచౌరా వెళ్లుచు మార్గమధ్యమున గట్లనర్సింగాపురములో శ్రీస్వామివారి దేవాలయసంబంధవిషయముగ గోలకొండపై రెండుసంచికలలోని భాగము లను వాటియొక్క ఉద్ధరణములను గూడతీసుకొని దేవాలయ ఇంతెజాంకొరకు వాయి మిసలునకుచేర్చి ములుకనూరు మొకాములో ౨౯ బహిమను ౪౩ ఫస్లి తేదిన పైపత్రికలలోని దేవాలయసంబంధవిషయములను బలపరచుచు నిజస్థితిలో దేవాలయరాబడి చాలబాగుగనున్నదనియు ఇంతెజాంలోపములు గలవనియు, నొక కమేటి నేర్పరచి కమేటివారి ఇష్టప్రకారము ఇంతెజాం జరిపించుటుచితమనియు తమఅభిప్రాయమును ఆలీజనాబుసాహెబు [జిల్లాకరీంనగరు] గారికి పంపించుటకై మిసలుపై తజవీజుచేసినారు

౧౫-౩-౪౩ తేదీన నే చాలమంది ముఖ్యులగు హిందువులు ఒకవినతిపత్రములో జనాబుతహసీలుదారుసాహెబు [తా॥ హుజూరాబాదు] గారికి పైదేవాలయము చాలబాగుగనున్నదనియు ఆదాయము సక్రమపద్ధతులపై వినియోగపడుటలేదనియు ముక్త్యార్ దేవల్ బొప్పరాజు వెంకటరామరావుగారు సంబంధము గలిగియుండుటచే ఇట్టిగందరగోళము జరుగుచున్నది కావున ప్రభుత్వమువారు శ్రీ స్వామివారి దేవాలయరాబడిని సక్రమపద్ధతులపై నడిపించగలందులకై నొకకమేటినేర్పరచి దానిద్వారా ఇంతెజాంజరిపించగలరని ప్రార్థించిరి అసమయమున నే దేవాలయపెద్దపూజారియగు కొత్తకొండ బుచ్చయ్యగూడ బొప్పరాజు వెంకటరామరావు ముక్త్యార్ దేవల్ గాం సంబంధముగలిగియుండుటచే ఇంతెజాంలోపములకు కారణమనియు కమేటిద్వారా దేవాలయవ్యవహారములను నడిపించుట అవసరమని దరఖాస్తుద్వారానేకాక వాఙ్మూలముద్వారాగూడ తన సమ్మతిని తెలియపరచినారు

స్వామువారిఉత్సవము సమీపించినది పూజారీలు, దేవల్ ముక్తారు రావుగారును ఏదో ఎత్తువేయుచున్నట్లు తెలియుచున్నది పూజారిలు తహసీలులోనికల్పుకొని జిల్లాకుపోవుచున్నటుల తెలియుచున్నది కాని జనాబుసాహెబు[జిల్లా] గారి అభిప్రాయము విషయములోగూడ ఇంతవపూర్వము వారిఇనిస్పెక్షనులవలన యాత్రికులవలనవచ్చు దేవాలయరాబడిని పూజారీలు తీసుకొనుచు దాని లెక్కనుంచరనియు, ఏమాత్రము యాత్రికులసౌకర్యార్థమై వినియోగపడుటలేదనియు, శ్రీస్వామివారికిపూజారీలుపెట్టిన ఆభరణములుగూడ లేవనియు ఇందువిషయమై కమేటిద్వారా ఇంతెజాంజరిపించవలయుననియు ఆజ్ఞాపించినట్లు తెలియుచున్నది ఇకముందేమికానున్నదో యాత్రికుల అదృష్టము

పూజారీల,రావుగారల ఎత్తుఎటులపరిణమించునో తెలియదు మొత్తముమీద ఉత్సవము సమీపించినది కావునఆలీజనాబుసాహెబుజిల్లాగారు [కరీంనగరు] మొత్తము రాబడిని తమనిగరానిలో ఉంచుఏర్పాట్లు త్వరలోచేయుట చాలఅవసరమని తలంచుచున్నారు

ఒక హత్య, ఒక ప్రమాదమరణము

[ఒక విలేఖరి]

రాయకల్, ౧ ఇస్ఫందార్ —

రాయకల్ ప్రాంతములో బూర్గులగను గ్రామమునందు మారూఫలియనువారికి జైనులాబ్దాను మంజూలామియా అనియిరువురు కుమారులుగలరు వారొకసారి జైలునుభవించియున్నవారే అయితే యిప్పుడు ౮ బహమను ౧౩౫౨ ఫస్లి నాడువారిరువురును కలహించిరి జైనులాబ్దాను ఆగ్రహముతో మియాను కొట్టిచంపెనట శవమును మహబూబునగరంజిల్లాఆసుపత్రికి పంపి పరీక్షించి పెద్దవాడగు జైనులాబ్దానును జైలునందుంచినారు

అనాడే బూర్గులలోనే మంచనారాయణయింట ఒకయాడిగవారి ౧౫ సంవత్సరముల వయసుగల స్త్రీయింటపోరెబడి రొట్టెలు, బరుజాదొంగలించుకొని తీసికొనిపోవుచుండగా యింటివారుగమనించి ఆమెఅత్తకు చెప్పిరి ఆపడుచు ఈలోగానే భయముచే భావిలోపడి మరణించెను శవమును జిల్లాకు పంపిరి శవపరీక్షముగిసినపిమ్మట సంస్కారముచేయుచుండెను

మూడు ఎలుగుబంట్లతో ఒక్కడై పోరుట

అసిఫాబాదునుండి ఇట్లు తెలియుచున్నది —

కొన్నిదినములకు ముందు జంగరను అను వాడు మూగలు సిరిపూరం తాలూకాలో చేరిన వాంకుడుగ్రామపు గొల్లవాడు బీడకును పోవుచుండెను త్రోవలో ఒక ఎలుగుబంటు ఉండెను వానిని ఆకరించగా ౩-౪ వేరకొని యువకునితో పోరాడెను గొల్లవాడు సాధ్యమైనంతవరకు పోరాడి చివరకు స్మృతితప్పిపోయెను తర్వాత కొంతమంది బాటసారులు గొల్లవానిని ఔషధశాలలో చేర్చుపరచిరి కాని మూడవదినమే మరణించెను

నోటీసు

బాపురావు హైకోర్టువకీలు గౌలిగూడ హైద్రాబాదు దక్కనుగారి దఫ్తరునుండి

నాక్లయింటగు నిజాంబాదుజిల్లా కామారెడ్డితాలూకా దోమకొండ సంస్థానం, రాజాసదాశివరావు మహారణధీరవంతుగారి కొమారుడు రాజావేంకటేశ్వరరావుగారి వలన యిన్స్ట్రక్షను పొంది తెలియజేయడ మేమనగా—

తన తండ్రికట్టించిన గృహములపైకి దోమకొండలో కోటబయట ఒక బంగ్లా పెంకుటిండ్లకంపౌండుతోసహా కట్టించివుండిరి అట్టిబంగ్లాలో రాఘవులు, లక్ష్మణదాసు అనువారలను హంగామిగా వుంచబడిరి.

ఇప్పుడు పైవారలు సదరుబంగ్లాను దురుద్దేశముతో యితరులకు తమదని తెలుపుతూ విక్రయమునకుగాని, ఆధుకమునకుగాని చూపుచున్నటుల మాకు తెలియుచున్నది. అయితే వారలకు వలాటిహక్కులేదు. దీనికి హక్కుదారుడు నాక్లయింటుమాత్రమే. కావున యీనోటీసుకు విరుద్ధముగా ఎవరైనను దురుద్దేశముతోనైనగాని, మోసమువలననైనగాని మరియేవిధముననైనగాని పైవారలతో వ్యవహరించినయెడల నష్టపడుదురు. అట్టి వ్యవహారము చెల్లబోదు.

బలవంతపు సంస్కరణము

౧ వ ఇస్ఫందారు ఉద్గీరునుండి ఇట్లు తెలియుచున్నది ఉద్గీరు బీదరుజిల్లాలో చేరియున్నది. ఈగ్రామములో ఊరిబయట తోటబావి గలదు. గ్రామమెుత్తం హిందు, ముసల్మానులు ఆభావినుండి మంచినీరు తెచ్చుట వాడుక. ఈగ్రామములో ఆర్యసమాజ మందిరము కల ఆర్యసమాజ కార్యదర్శిగారి షెల్లెలు గ్రామపంచములను తోటబావినుండి నీరుతీసుకొని పోవచ్చునని చెప్పినను పంచములు వెరచిపోకున్నంయున వాండ్లను బలవంతపెట్టి భావిలోదింపి నీరు తీసుకపొమ్మని బాధపెట్టెను. ఈసమయములో హిందూ, ముసల్మానులు నీకపైె ఆగ్రహించి కార్యదర్శిగారి చెల్లెలు అక్కడినుండి బయలుదేరి పోలీసువారలకు తెలిపెను

షణ్మాసపరీక్ష జాల్నా

ప్రధానోపాధ్యాయుల (ఉన్నత పాఠశాల, జాల్నా) వారు ఇట్లు తెలుపుచున్నారు.

ఉన్నత పాఠశాల [జాల్నా] మెట్రిక్ షణ్మాసపరీక్ష సణ ౧౩౪౭ ఫ. ౧౯ ఇస్ఫందారు సణ ౧౩౪౭ ఫ. నుండి ప్రారంభించబడి ౨౫ ఇస్ఫందారువరకు అయిపోవును. ప్రయివేటు అభ్యర్థులు రెండు రూపాయిలు ఫీజు ౫ తేదీలోపల చెల్లించి పరీక్షలో పాల్గొనవచ్చును.

భువనగిరి మిడిల్ స్కూలు విద్యార్థులు

విశేషములు చూచివచ్చుట

భువనగిరి: ౨౭—౩—౪౭ ఫ.

గతమాసములో మాబడిపిల్లలు నగరమునకు కొలినడకతో ౩౦ మంది సంఘముగా వెళ్లిరి. మఱియు ఈనెలలో కొందరు విద్యార్థులు కాలినడకతో ఆరుదినములలో నల్గొండ పానగల్ యాత్రచేసిరి. పానగల్‌లో సభాస్వామి వగు మ॥ రా॥ దేవిసింగుగారు మఱియు నల్గొండయొక్క ఇద్దరు ఉపాధ్యాయులును, యెల్లారెడ్డిగూడెము యొక్క పత్రికవాళయుడును వీరికి చేయూత నొసగిరి; పానగల్‌యందలి పచ్చల సోమేశ్వరాలయ శిల్పకళాకుశలత్వము, మరియు వెంకటేశ్వర దేవాలయముయొక్క శిఖరముపైని విగ్రహాదులయొక్క పనిచాతుర్యము చూడబడినవి. ఇకముందు పైదేవాలయములను శుభ్రపరచుటకై సర్కారునుండి సహాయము ఒసగబడునని వదంతి. ఉదయసముద్ర చెరువుకట్టపైని ఖుష్బుపా॥గారి శిలాశాసనముకూడ చూడబడెను. అన్నపూర్ణ పర్వతమందు ఏకాలమునందైనను నీరెండని మంచినీటి చెలమయొక్కటి కలదు. మంచినీటి చెలమయేగాక అచ్చటచ్చట (పానగలలో) యేడెనిమిది అనాది శిలాశాసనములు చూడబడినవి, అందొకదానియందు కాకతీయా రాజ్య నామము కలదు.

ఇట్లు
హనుమంతరావు, విద్యార్థి సంఘ సభ్యుడు

శ్రీరామ భజన సమాజము

మిర్యాలగూడెం

మిర్యాలగూడెం శ్రీరామ భజన కార్యదర్శియగు కే. భీష్మంగారు ఇట్లు తెల్పుచున్నారు:—

సమాజకార్య నిర్వాహకులు

ఇచ్చట శ్రీముఖనామ సంవత్సర ఆషాఢ బ ౧ ట శని వారం శ్రీరామమందిర భజనసమాజము స్థాపింపబడినది. దాని కార్యనిర్వాహకవర్గము యీ క్రిందివిధముగా తేటపరుపబడు చున్నది.

౧. అధ్యక్షుడు తెన్నవెంకయ్యగారు ౨. ఉపాధ్యక్షులు గౌరు అంకయ్యగారు. సింగిరికొండ భీష్మయ్యగారు, ౩. కార్యదర్శి కుక్కడపు భీష్మంగారు, ౪. సహాయకార్యదర్శి. వెంపటి నరసింహ్మంగారు. సదరు సమాజము పదిమంది సభ్యులతో ఏర్పడినది.

నియమములు

ప్రతిశనివారము భజన సమాజమువారు భజనచేయుచు తిరిగెదరు. వచ్చిన ధాన్యమును ఒకచో ప్రోగుచేసి ప్రతి శ్రీరామనవమినాడు హరిజనులకు మరియు యితర బీదలకు ఆహారముగా పంచిపెట్టుట

సభ

[illegible] శుక్రవారంరోజున పైసమాజంవారు ఒకసభ సమావేశము చేసిరి. సభాకార్యక్రమము ప్రదయము ౯. ౧౧ కు ప్రారంభమైనది ఈసభకు భజనసమాజం వారందరును, మరియు యీగ్రామ పలువురు వైశ్యసోదర ప్రముఖులును వచ్చిరి రా॥ నోరుగంటి అచ్చయ్యగారు మ రా. జె ఎ యస్ గుప్త [ప్లీడరు] గారిని యీసభకు అధ్యక్షునిగా యెన్నుకొనిరి, తదుపరి ఆఎన్నికను రా॥ గౌరుకోటయ్యగారిచే బలపరిచిరి సమాజము వారందరిచే ఆమోదింపబడెను అటుపిమ్మట గుప్తగారు అధ్యక్షపీఠ మలంకరించిరి వారు యీక్రింది విషయముల గురించి తేటతెల్లముగను ఆహ్లాదకరముగను ఒక గంటసేపు ఉపన్యసించిరి

౧ ఈశ్వరుడు మరియు అతని గుణప్రభావము, ౨. ఈశ్వరప్రార్థన చేయువిధము, ౩ భక్తిమార్గము, ౪ జన్మ, ౫. మనుష్యుడు మరియు అతని కర్తవ్యము, ౬. మోక్షమునకు మార్గము

విందు సమాజ ప్రశంస

సభ జయప్రదముగ. ౯ ౧౨ లకు ముగిసెను, అటుపిమ్మట అచ్చట వున్నవారందరికిని పై ఉదహరింపబడిన, సమాజమువారికిని, రా॥ గౌరుకోటయ్యగారు ఒకవిందు జర్పిరి. దీనికి సమాజంవారు రా॥ గౌరు కోటయ్యగారికి కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాము.

ఈసమాజము మిగుల ఉత్సాహపూర్వకముగా పనిచేయుచున్నందున ఈగ్రామ ప్రజలందరు తమ సంతోషమును వెలిబుచ్చుచున్నారు. మరి రా॥ జగ్గి కోటయ్యగారు (వర్తక సంఘ సభ్యుడు) భజన పరికరములకొరకై కొంత ద్రవ్యసాహాయము చేయుటకు వాగ్దత్తము చేసియున్నారు. ఈశ్వరుడు వీరికి సర్వదా ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధులు కలిగించుగాక! మేమందరము వీరికి కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాము.

వైకుంఠైకాదశి భజన

ఈసంవత్సరము పుష్య శు ౧౧ బుధవారంరోజు వైకుంఠఏకాదశి మహాఆనందకరముగా జరుపబడెను. పల్లెటూరి ప్రజలు చాలమంది వచ్చిరి. మరియు యీగ్రామ సమీపములోనున్న అలగడ్ప, మరియు శెట్టిపాలెము భజన సమాజములువచ్చి భజనలు జర్పిరి. ద్వాదశిరోజు బీదలకు మరియు ఇతరులకు అన్నదానము జరుపబడెను. పైరెండు సమాజముల వారికి యీగ్రామ శ్రీరామ సమాజమువారు విందు జర్పిరి.

యాదగిరిలో ప్లేగు

యాదగిరినుండి తెలియుచున్నదేమనగా.

యాదగిరిలో ప్లేగు అధికముగా ప్రజరిల్లి బాజారులు మొత్తం ఖాళీఆయినవి. విధిలేక న్యాయస్థానము సయ్యదాపురంనకు మార్చబడినది మొత్తము పాఠశాలలు ఆగిపోయినవి మిక్కిలిగా ప్రజలు నగరం చేరినారు

రధోత్సవము

(ఒక విలేఖరి)

(గద్వాల సమస్థాన) జాగీరు పెదిన్నె,

గద్వాల సమస్థానంలో చేరిన జాగీరు పెదిన్నె గ్రామములో పుష్య శు ౧౨ లు శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి రధోత్సవము పట్వారి రాఘప్పగారి శ్రద్ధావిశేషములచే అతిరమణీయముగా జరుగబడినది ప్రతిసంవత్సరమటి యీయుత్సవములో నాలుగుదినములు స్వామివారి వేడుకలు జరుపబడెను

మ. ఘ. వ. నిజాంసంస్థానపు రైల్వే

ప్రకటన

౧౯౩౮ జనవరి ౧౫ తారీఖునుండి రాజపూరులెవల్ క్రాసింగువద్ద నిలువబడని ప్యాసింజరుబండ్లు.

౧౯౩౮ జనవరి ౧౫ తారీఖునుండి నెం ౩౬ రు ఎగువ ప్యాసింజరుబండియు, నెం ౩౮రు దిగువ ప్యాసింజరుబండియు బొలానగరుకును, గుల్లపల్లికిని మధ్యనుండు రాజపూరులెవల్ క్రాసింగు. (మైలు ౫౧/౯) వద్ద నిలువవు. అయితే రైల్వేమోటారు బస్సులు ప్రయాణికులకు అందుబాటులోనుండును.

సికింద్రాబాద్, ౨ జనవరి ౩౮ } (ఆజ్ఞచేత) ఎచ్. ఇ. విలియంస్, చీఫ్ట్రాన్స్పోర్టేషను సూపరింటెండెంట్ మరియు చీఫ్ కమర్షియల్ మేనేజరు.

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

—(:o:)—

సింగరేణి కాలియరీసునుండి డోర్నకల్లునకు పోవు నెం ౧౫ రు. మిక్సెడుబండియొక్కయు, డోర్నకల్లునుండి కాజీపేటకుబోవు నెం ౬ రు ఫాస్టుమిక్సెడు బండియొక్కయు రాకపోకల కాలములో మార్పు.

౧౯౩౮ జనవరి ౧౫ వ తేది సోమవారమునుండి పైజెప్పిన రైలుబండ్ల కాలములు క్రిందజెప్పినరీతిని మార్చబడును:—

నెం ౧౫ మిక్సెడు

సింగరేణికాలియరీసు పోక గం. ౧—౨౫ ని | డోర్నకలు జంక్షను రాక ,, ౭—౪౫ ని

నెం ౬ రు ఫాస్టు మిక్సెడు

డోర్నకల్ జంక్షను రాక గం ౨౩—౦౯ ని	కాజీపేట జంక్షను రాక గం ౬—౧౬ ని
,, పోక ,, ౩—౦౮ ,,	,, పోక ,, ౬—౧౨ ని
	(నేరుగా వార్ధాకు పోవును)

మధ్యస్టేషనులలో కాలవివరములను ఆయాస్టేషను మాస్టర్లను అడిగిగాని స్టేషన్లలో పెద్దటైంటేబిలు షీట్లనుజూచిగాని తెలిసికొనవచ్చును.

సికిందరాబాదు దక్కను } తేది ౩ జనవరి ౧౯౩౮ }

(ఆజ్ఞచేత)
ఎచ్. ఇ. విలియంస్,
చీఫ్ట్రాన్స్పోర్టేషను సూపరింటెండెంటు, మరియు
చీఫ్కమర్షియలు మేనేజరు.

జాబులు

ఉస్మానియా విశ్వవిద్యాలయము

(ఒకరు)

హైదరాబాదునందు ప్రభుత్వమువారిచే స్థాపింపబడి పనిచేయుచున్న ఈ విశ్వవిద్యాలయము యొక్క యోగ్యతా విశేషమును హిందూదేశము నందును, ఇంగ్లాండునందును బాగుగా ప్రకటించువిషయమున మేధాసంపన్నులగు మన ప్రభుత్వము వారు చేయుచున్న ప్రయత్నములు ఫలవంతములగుననుట కెట్టి సందేహము నులేదు.

ఇంగ్లాండులోనున్న కాలమునందు మన ప్రభుత్వ సభ్యులు ఈవిషయమున తగినవిధమున కృషిచేసిరనుటకు రెండు మేడి లుసభల కాలములో అక్కడి పత్రికలందు ప్రకటింపబడిన వార్తలే సాక్ష్యము. కొంతకాలము క్రిందప్రజాఐక్య విద్యా మహాసభ కర్తృత్వులుగా దయచేసిన పండిత హృదయనాథ కుంజ్రూగారు విశ్వవిద్యాలయమును జూచి మెచ్చుకొనిరి. విఖ్యాతులగు పండిత మదనమోహన మాలవ్యాగారి ప్రశంసను కూడ ఈవిద్యాలయ స్థాపకులు పొందిరని వినియుంటిమి. పి. సి. రాయగారిటీవల నేర్పింపబడిరికదా సి. వి. రామను మున్నగు మహనీయు లప్పుడప్పుడు వచ్చుచుండుటకదా అట్టి సందర్భములందు వారిచే ఈవిశ్వవిద్యాలయ ప్రశంస జరిపించబడుచున్నది.

ఇటీవల మహాకవి రవీంద్రుడు ప్రభుత్వమువలన ఆహ్వానింపబడెను. ప్రభుత్వార్థిగ వారు దివ్యప్రాసాదమున విడిసిరి. సకలసౌకర్యములు పొందిరి విశ్వవిద్యాలయ పక్షమున మహోపన్యాసము చేసిరి. వారుమన విశ్వవిద్యాలయము నమితముగ పొగడిరి. ఇచ్చట పొగడుటయేకాక కలకత్తాను వెళ్లిన పిమ్మటకూడ దీనిని ఎంతో ప్రశంసించి హిందూ విశ్వవిద్యాలయమునకన్న గీనిమందిరములు మిన్నగానున్నవని వ్రాసిచ్చిరి.

రాబోవు మాసమున మన విశ్వవిద్యాలయమువారు విఖ్యాతియుతులను ఆంధ్ర విశ్వవిద్యాలయ యోపాధ్యక్షులును నగు సర్ యస్. రాధాకృష్ణయ్యగారు ఉస్మానియా విశ్వవిద్యాలయ పక్షమున నుపన్యాసము లొసగుటకు ఆహ్వానింపబడియున్నారని పత్రికలలో వచ్చినది. ఇదిచాలమంచి పనియేము. నాటి వారిలనకూడ మన విశ్వవిద్యాలయము ప్రశంసబడయుననుట నిశ్చయము. ఏమాత్రమును సందేహము లేదు.

ఇక్కడ యెందరి పొగడ్తకంటె ఈపంది మహాశయుని పొగడ్త చాల విలువకలదియగును. ఏలయనగా, వారు ఆంధ్ర విశ్వవిద్యాలయ కర్తలు. వారివలన ప్రశంసింపబడినచో, ఈ రాష్ట్రములోని ౭౧ లక్షల ఆంధ్రులమ ఇకముందు ఈ విశ్వవిద్యాలయము నాక్షేపింపకుండ నోరుమూయించ వచ్చును.

ప్రభుత్వమువా రింతటితో నుపేక్షించరాదు. హిందూదేశమునగల ముఖ్యవిద్యాధికులను ప్రభుత్వాతిథులుగా ఒక తిథపువాని నొకరిని రప్పించి, మన విశ్వవిద్యాలయమును, దానికట్టబోవు మందిరములను చూపించి వారిప్రశంసను సంపాదించుట చాల ఉపయోగకరము. జే సి. బోసువంటి ఉత్తమవిద్యాధికులెందరో కలరు. ఒక్కొక్క రొక్క వాక్యము పలికినను మన విశ్వవిద్యాలయ యశశ్చంద్రికలు దిగంతములు వ్యాపింపగలవు.

అయినను ఒకవిషయమునమాత్రము జ్ఞాగపపరగవలసియున్నది మాడర్నరివ్యూ పత్రికాధిపతియగు రామానంద చటర్జీ మాత్రము ఈ కోర్యమున మన ప్రభుత్వమువారు ఆహ్వానించకూడదు ఏలయన కొన్నివత్సరములక్రింద వాడు, మనవిశ్వవిద్యాలయముయొక్క నియమములను. నిజేకవలన, నవాబ్ సర్ హైదర్ నవాజ్ జంగుగారు పంపగా చదివి తన మాసపత్రికలో "నాటలో ౧౦ మందియొక్క మాతృభాషను మిగిలిన గొంతుచేసె బలవంతముగా నెట్టుట చాల అన్యాయమైన సంగతి" యని వ్రాసెను; కనుక వీటిలో మరలప్రూర్వము వలె విరుద్ధముగా ప్రశంసావాక్యముల జెప్పించుట కష్టము కనుక వారిని వదలిపెట్టుటయే సర్వవిధముల మంచిదని నా మనవి

మొత్తముమీద మన విశ్వవిద్యాలయాధికారులవలంబించిన మార్గము చాల లాభప్రదమైనదనియు జయప్రదమైనదనుటను చెప్పుటకెట్టి యభ్యంతరమును లేదు.

మాంస మీమాంస

మాంసము వేదచోదితమే

చిలుకూరు

నేను నాభాగాలలో విపులముగా వ్రాయు పత్రికకు సంపాదకులను పాఠకులను వేధింపక నూర్ల ప్రాయముగా జవాబిచ్చుటకు పాఠకుల వ్యాధాభావించక ప్రత్యక్షరము గమనించు ప్రార్థితులు అతనివ యమునకెల్లో ద్వయు బయలుదేరినాడు మొదట వేదములలో బాహ్య గాథాంశము మున్నారు ఇది సర్వసామాన్యప్రశ్న అయ్యదు యముని కలదని చాలమంది వృధాగా వాదించినారు. పార్యాదిగనే ఆవాడుత్తును. వేదకాలములో మాంసభక్షణమే విశేషము. గోవులనుకూడ తినుచుండిరి. యజ్ఞములలో పశువధయే ప్రధానము అంచుచేత నే జైన బౌద్ధులు వేదముల నిరాకరించి వేరుమతముల స్థాపించిరి ఆర్యసామాజికులు వేదములలో పశుహింస లేదని వేదమంత్రములకు విపరీతార్థము చెప్పి తప్పుకొనుట నాకు తెలియును పూజ్యులైన శ్రీమద్దయానంద సరస్వతీ భగవత్పాదులవారు తమ సత్యార్థ ప్రకాశికలో దీనిని విపులముగా సిద్ధాంతించినారు అయినను నిరుపమానములచే వేదకాలమందలి మాంస భక్షణమును నిరూపింతును యజ్ఞములలో చేటికి మేకల మెడలు కోయుదురు. సోమయాగములు మేకల మేషల పెరుమటను, అశ్వమేధము యములలోనను రాజుల పాత్యముగా వర్ణించినారు వేదానంతర్యములు ... కని యజ్ఞములలో మేకలనంపుదురు, చార్వాకులు కన్న ప్రూర్వులు వారు యజ్ఞములలో పశుహింసను ఖండించినారు. చూడుడు

శ్లో॥ నిహతస్య పశోర్యజ్ఞే స్వర్గ ప్రాప్తిర్యదీష్యతే ।

స్వపితా యజమానేన కంనుకస్మాన్న హన్యతే॥

యజ్ఞములో చంపబడిన పశువు స్వర్గమునకు పోవునని యజమాని పశువునకుమారు ననతండ్రినే యేలచంపడు! అన్నారు చార్వాకులు. అదేరీతి శ్రాద్ధములో పశువులజంపి వాని మాంసము తినుటనిట్లు చార్వాకులు ఎగసించినారు.

శ్లో॥ మృతానామపి జంతూనాం శ్రాద్ధం చేత్తృప్తి కారణం

నిర్వాణస్య ప్రదీపస్య స్నేహస్సంవర్ధయేచ్ఛిఖాం॥

ఒకవేళ వేదములలో యజ్ఞమందు పశుమాంసలేదనిన చార్వాకుల కాలమునుండి నేటివరకు ఆచారములోనున్నదాని చే మనవలెను చార్వాకుల కాలములో పశుయజ్ఞములు లేకుండినవారింత తీవ్రముగా ఖండింప నవసరమేముండెను, యజ్ఞములందేకాక సర్వసాధారణముగా వేదకాలమునందలి మాంసభక్షణ విషయమున రెండుమాటలు చెప్పెద. ఋగ్వేదములో మూడువిధముల భోజనములు వర్ణించినారు.

(౧) క్షీరౌదనము (౨) దధ్యోదనము (౩) మాంసౌదనము. మండలము ౧ సూక్త (౨౯,౫) (౨౫,౩౭) సూ ౬ సూ, ౨౯ ౪) I-Rigvedic Culture by A. C. Das. పుట ౨౦౨, Mamsa was a regular food of vedic Aryans వేదకాలమున మాంసము అద్యంత సాధారణ భోజనము.—దాసు పుట ౨౦౩, శతపథబ్రాహ్మణములో అతిథులకు మహోక్షము అనగ ఎద్దును లేక మహాజమును అనగా పెద్దమేకను వండిపెట్టవలెనని శాసించినారు (శతపథ ప్రాహ్మణము (౩ ౧ మ.౨,౪) లోకమానిదే వాతబోధకులు యాజ్ఞవల్క్య మహర్షి (వాజ ౧, ౧౮౯)నాడు యజ్ఞశాలయందు అసిక "స్వాదనము" మాంసలము" గానుండిన సంగంగా నుండెడువాడు. (శత బ్రాహ్మ. ౩ ౪, మ ౧౨-౨౧) ఇంద్రునికి ఎద్దులను బలియిచ్చుచుండిరి (ఋగ్వే మం ౧౦. సూ ౨౭,౨) అగ్నికి వృషభములు వాగ్రముగా సమర్పించిరి (ఋ ౧ మ ౨ సూ. ౨౮,౫) అశ్వమేధ మందలి గుఱ్ఱములు మవండి .... (ఋ. మం. ౨, సూ ౧౬-౨౧, ౧౨) రంతిదేవుడు దినము ౨౦౦౦ ఆవులను చంపి అతిథిపూజ చేయుచుండెను. (మహాభారతము వనపర్వము) ప్రాచీనవేదముల నిరీక్షకులు ప్రాశీగోడవారు I-Rigvedic Culture అను ఆంగ్లగ్రంథములో చూడగలరు కొన్ని దుర్భావములవలన వేదకాలమునాటి మాంసము వాడుకగా నుండెడిదని విరదమయ్యెడి. నేటికి కూడ పూజారులు ... గోపవిత్రతే అనిగిరి శుద్ధజంగ్లీలు వారి బాదర్య్యను నావూ అని మమనిరికి జాతితెన్నులేక నిర్దేశమన జడినట్లు తొందరపడి కారు తెలియక పిచ్చిప్రాతలు వ్రాయు సర్కారిల్లి నాగరికల్లి అను మహానుభావులతో నాకు వాదింపవలదు పనిమ

అయ్యదుగారు వ్రాసిన ఆహారమాట విషయములకు నేను జవాబు యిచ్చితికిచ్చిన జవాబులో సిద్ధముయున్నాను. ఇక ధర్మశాస్త్రములమాట అదిగేమన్నదయ్యా యిూనిచ్చును. ధర్మశాస్త్రకారులు మాంసములిందు వ్రాసినారు ఆస్తంబుడు, విష్ణువు, గౌతముడు, మాంసములన్నియు తినదగినవి తప్పితే గోవు (ఊనవనోవ్రతకను పదవిపడు) చంపి తినవచ్చునని చెప్పినారు గౌతముడు మాత్రము పంచ నఖాభక్ష్యములయిన గోవులకు జంతువులను తినవలదన్నాడు. మనువు ఏమన్నాడనగా

"న మాంసభక్షణే దోషా

న మద్యే న చ మైథునే"

అని సెలవిచ్చినారు. మహాపురాణములందును శ్రాద్ధములలో మాంసమును మునులు పిత్రిదేవతలకు దానివించు, తర్వాత పంచిన్నది బ్రాహ్మణులను బలిసించి ప్రస్తుత్రాగ చర్మమునుపైదచార్పులను జెట్టి వారికి మాంసభోజనమును పెట్టిన పితృదేవతలు స్వర్గములో బహుకాలమునుండి సంతృప్తిపడుదురన్నారు. ఇంతమాత్రము సూచించిన నా "అయ్యరు" గారికి చాలుననుకొందును. ఇంక విరములగోని ధర్మశాస్త్రములను చెరిగి సొంపుపట్టగలసమర్థును అదియు నింటిలో ఏయుమున్నాను

మాంసభక్షణము రాక్షసకృత్యమని అయ్యరుగారు సెలవిచ్చినారు అటులగాక ఆట్టెన ఋషులందరును శ్రీ రామాయణము రాక్షసులే యగుదురా? రాక్షసులు పురాణములు వర్ణించినంతటి దుర్మార్గులుగా కనరారు రాక్షసులను పురుషులను అమానుషులుగా చిత్రించినారు. రాక్షసులు దేవతల దాయాదులకది రామాయణము దేవతలకన్న నాగరికులు అంతో నాగరికతజూచి హనుమంతుడు ప్రశంసించెను లేదా! మాంసభక్షణమున బలిష్ఠులైన రాక్షసులు పడిపోయి నారనుకొందురు. అంతమాత్రమే మాంసభక్షకులను గజగజ వణికించెను. దేవతలెన్నిమారులు రాక్షసుల చేతిలో ఓడిపోయిరో ఎవ్వరు దేవతలను బలపరచి స్వాయుయుద్ధములో రాక్షసుల నోడించిరో చూచుడు. ఎప్పుడును దేవతలు ఇంద్రుడో బ్రహ్మయో, విష్ణువో వారిని రాయబారము పంపి కాపాడుచుండు రాక్షసుల వధించినిరి మాయావాదము పచ్చువ్వు రాక్షసుల పోషించుటకు మోహినిరూపములు అయ్యెను. తర్వాతను బంపయ్యెను బ్రహ్మపుత్రులేను అద్రములు పెండ్లాండ్ల తోడ విడిచి పారిపోయి యుద్ధములో నూరోండ్రా చెను.

శ్రీరాముడు మాంసమును తినెను ప్రమాణములు రామాయణభారతములలో ప్రక్షిప్తములని సంపసేనివాన్ని ప్రక్షిప్తమని మూసిను సరిపెట్టుచున్న అనుచునుందు అసంతుష్టులో నూమా! ఇట్టివేసుమా కప్పదాటులు,

(౨)

అయ్యరితో బాటు అదిఅంగమ్య గుణామును ఒప్పుతు దిగినారు. వారికెస్ట్రాపారములనన్ కేవలముమన్న. కొందరి వ్యాసములలో జవాబిచ్చు అంగుమాత్రముచే చెప్పి ... బూనినచో చర్చితస్వర్ణ మగును.

చందాదారులకు విజ్ఞప్తి

ఈ క్రింది నెంబర్లుగల చందాదారుల చందాధనము ఇన్నందియారు ౧౩౪౩ ఫ. నెలతో పూర్తి యగునుగాన వరుసగా వి. పి. లపు పంపుచున్నాము, వి. పి. లను తీసుకొని పత్రికను ప్రోత్సహించెదరుగాకయని మనవి. ఏదేనికారణముచే చందాచెల్లింపజాలనివారు వెంటనే తెలియజేసి ఖర్చులు తగులకుండ చేయుదురుగాక.

౫౩౭, ౫౮, ౩౯౯, ౨౦౩, ౧౨౬, ౧౫౫, ౬౯౪, ౧౧౯ ౧౪౧, ౭౨౯, ౧౦౬, ౨౨౪, ౯౫౬, ౪౫౩, ౧౪౬, ౭౩౭ ౧౪౯, ౧౮౬, ౭౦౩, ౩౯౪, ౯౪, ౨౧౧, ౪౧౯, ౧౭౬.

మేనేజరు గోలకొండ పత్రిక.

నోటు — ప్రత్యుత్తరమున చందానెంబరు వేయవలెను

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం॥ పుష్య బ॥ ౭

సోమవారము

జాగీర్దారు సంఘము

పన్నుల మాఫీ

హైదరాబాదునగరములో జాగీర్దారుల సంఘమని యొకటి యేర్పడియున్న సంగతిచాల మందికి తెలియదు. అందు చిన్నవి, పెద్దవి జాగీర్లు ౧౪౮ చేరియున్నవి. ఈ ౧౪౮ జాగీర్దారుల పక్షమున నప్పుడప్పుడు నగరమందు కార్యనిర్వాహకసభలు జరుగుచుండును. జాగీర్దారులు తమ కిబ్బందులేమైనయుండిన వాటిని ప్రతిఘటించుటకై యీసంఘ మేర్పడినది ఇబ్బందులు వారికి రెండు రెండు అనవచ్చును. ఖాల్సాయిలాఖానుండి గాని, లేక ప్రజలనుండియో యిబ్బందులు కలుగును. ఇటీవల జాగరుదారుల కెవ్వరెవ్వరికి పోలీసు హక్కులున్నవో అట్టివారిహక్కులు తీసివైచి ఖాల్సానుండియే ఇంతెజాము కావలెనను సమస్య యిటీవల విచారణలోనున్నది. జాగీర్దారులు తమ హక్కులు మంటగలువనే గలసెనని శంకనుపూరించుచున్నారు. రెండవది రైతులయిబ్బంది. ఇంతవరకు సాధారణము ఖాల్సారైతులను జూచి నట్లు ఏజాగీర్దారుకూడ తమరైతులను జూచినా డనిమేము కంఠోక్తిగా చెప్పజాలము. సాధారణముగాఖాల్సాకన్న జాగీరులలో పన్నులు హెచ్చు. మాల్గుజారీ అధికారములు జాగీర్దారులకు సంపూర్ణముగాకలవు. వారిపై మురాఫాలేదు రైతులింకెవ్వరివద్దకిపోయి మొర్రపెట్టవలెను. పన్ను పెట్టేట్టి వను జాగీర్దారులు వినరు. అయితే ఒకేమార్గము కాలేకలదు. రైతులుపన్ను ఎగగొట్టుట ఎగగొట్టిన మాత్రముకే చెప్పకొనిన మాకు తెలియ దుకొన్నట్లు. బందోబస్తు అనేకజాగీరులలో కాలేదు. అయినను అదొక ప్రశంసనీయమైన దికాదు. కావున బందోబస్తుకాని జాగీర్దారుకు పన్నువిషయమున మేముసహాయము చేయుమని ప్రభుత్వముకాకోరెదరు. బందోబస్తు అయినవారు రూపాయికి ౧॥ అణా కమిషన్ తీసుకొని జాగీర్దారునన్న వసూలుచేయించి యిత్తురు.

ఇట్లు జాగీరులలో పన్ను హెచ్చుగానున్నను రాష్ట్రమంతయుపంటలులేక, ధరలులేక దుడ్డుబుట్టక, కూడుపుట్టక రైతులు మలమలమాడి అన్నమోరామచంద్రాయని యిబ్బంది పడుచుండినను జాగీర్దారు లింతవరకు పన్నులను సంపూర్ణముగా తమరైతులను నిలబెట్టిరో వంగబెట్టిరో యెట్లో యొకరీతి వసూలు చేయుచున్నారు రెండేండ్లుగా శ్రీ మ. ఘ. వ. నిజాం ప్రభువరేణ్యులు దయదలచి పన్నులలో నెంతయో మొత్తము మాఫీచేసినను వారి నాదర్శముగా గొనుటకు జాగీర్దారు లిచ్ఛగించిరైరి ఈసంవత్సరముకూడ ఖాల్సాలో పన్నులు కొంతమాఫీ ఇయ్యబడినవి కొందరు జాగీర్దారుల కిప్పటికైనా దయగలిగినదనిన నది సామాన్య విషయమా? వారిపై యెన్ని పద్యములు వ్రాసి యెన్నిస్తోత్రములు చేసినను తక్కువయే సుమా! మాఫీ అనుగ్రహము కావించినవారిలో మొదట ప్రశంసకు పాత్రులైనవారు కొల్లాపురము రాణీగారు నిన్న మొన్న సాలారుజంగుగారు చాలకొద్దిగా అనగా రూపాయికి అణా, రెండణాలవంతున మాఫీయిచ్చినారు శివరాజబహద్దరు సంస్థానమువారొక తమాషా హుకుమిచ్చినారు బీదరైతులకే ఖాల్సావంటిమాఫీ వతన్దార్లకు ధనికులకది వర్తింపదట ఆయినంతవరకే జమాబంది అన్నట్లున్నది కోర్టు నిగరానీలో నుండే సంస్థానములకు ఖాల్సావలె మాఫీయియ్యనైన దని వినుచున్నాము ఇదికోర్టువారి అనుగ్రహము కోర్టునిగరాని యెంతమంచిదోకదాయని తోచుచున్నది తక్కిన సంస్థానపు రైతులకు!

ఇప్పుడు ౧౪౮ జాగీర్దారుల సంఘము ఖాల్సావలె తమరైతులకును మాఫీయియ్యవలెనని మొన్ననే తమకమిటీలో తీర్మానముచేసినారని విని చాలసంతసించినాము. కాని యీ ౧౪౮ గురిలో యెందరు నిజముగా మాఫీయిత్తురో యెందరియ్యరో చూడవలసియున్నది

జాగీరుల ప్రజలకెన్నియో కష్టములుకలవు జాగీరులలో సాధారణంగా విద్యసున్నయే యనవచ్చును ౧౦—౧౫ లక్షలు ప్రతిసంవత్సరము వసూలగు జాగీరులలోనే సాలీనా ౧౦ వేలు కూడ విద్యపై ఖర్చుపెట్టరనిన యిక చిన్నచిన్న జాగీరులమాట యెవరు అడుగుదురు జాగీరులలోని యుద్యోగులు రాజబంధువులకో లేక బయటివారికో యియ్యబడుచుండును జాగీరుప్రజల కున్నతోద్యోగములు సాధారణముగా దొరకవు ఇక వైద్యసౌకర్యములు న్యాయసౌకర్యములు ఇవి యెవరికివట్టిన పన్నట్లున్నవి అట్టిచో యీ మాత్రముదయ జాగీర్దారులకు కలిగినదనిన జాగీరుప్రజల భావిదశ కొంతసుఖముగా కనబడుచున్న దన్న మాటయేకదా!

మురిగి గంజులశుద్ధి

ప్రభుత్వ వార్తాల యాధ్యక్షునినుండి ఈ క్రింది విషయమును తెలిసికొనుటకు మాకు సంతసమగుచున్నది:—

౧౯౩౩ సెప్టెంబరు ౨౫ వ తేదీనాటి విజ్ఞప్తిలో "మురిగిగంజాలు" అను శీర్షికగల సంపాదకీయము వచ్చియుండెను. ఆవిషయమున నేమి ఈమాట చెప్పవలెనని యున్నది. నగరాభివృద్ధి శాఖవారు (సిటీ ఇంప్రూవుమెంటు బోర్డు) ధాన్యపు మార్కెట్ల ఆరోగ్యస్థితిని బాగుచేయుటకు ప్రారంభించినారు. ... పనులను ప్రారంభించినారు.

పత్తిధర హెచ్చుచున్నది

ఇండియా జపానులకు ఒడంబడిక కుదిరినది

ఆఖరున జపానుదేశ ప్రతినిధులును ఇండియా ప్రతినిధులకును వాణిజ్య విషయమై ఒడంబడిక కుదిరినది ఇండియా సూచనలను అంగీకరించినట్లు జపాను ప్రతినిధులు జనవరి నెల తేదీ తెలిపిరి జనవరి ౫ వ తేదీనాడు రెండుదేశముల ప్రతినిధులును మరల కూడిరి సభలో జరిగిన విషయములు ౬ వ తేదీనాడు ప్రకటింపబడినవి అందులో ఒడంబడిక విషయములు తెలియుచున్నవి

ఈ ఒడంబడిక ప్రకారము ఇండియా జపానుల పరస్పరము, అభిమానము జూపును ఒకదేశము మరియొకదాని పై విధించు సుంకముల వలన దేశవ్యాపారమునకు నష్టము కలుగునో అది రెండవదానితో అనుకూలమైన ఏర్పాటుకై తిరిగి మాట్లాడవచ్చును

సుంకములు ఇండియాకు దిగుమతిచేయబడు జపానుసరకుల ధరనుబట్టి విధింపబడును రూపాయకును జపానువారి నాణెమగు ఎన్నుకును మారకపురేటు మారినపుడు అమార్పునట్టి మాత్రము జపానుసరకుల ధరలు ఎంతవరకు మార్పుచెందునో అంతలెక్కకే సుంకముల రేట్లును మార్చబడును అయినను అధమపక్షము జపాను ఇండియా ఒడంబడిక అమలునకు వచ్చి ఆయిదుమాసములు దాటిపోవునంతవరకైనను ఏలాటిసుంకములు మార్పులు చేయబడవు ఇండియా సరకులపై జపాను కూడ ప్రత్యేక సుంకములను విధింపవచ్చును కాని అట్టి హక్కు ఎన్నుతోటి రూపాయిల మారకపుధర ఒక నిర్ణీతమైన దానికంటె తగ్గియుండిననేగాని చెల్లదు

ఈ ఒడంబడిక మూడుసంవత్సరములు అమలులో నుండును ఈకాలములో జపానుఇండియాకు ప్రతిసంవత్సరము ౩౨౫ కోట్ల గజములగుడ్డను దిగుమతి చేయవచ్చును జపాను భారతదేశమునుండి పదిలక్షల బేళ్ల పత్తిని కొనుటకు అంగీకరించినది జపాను ఎగుమతులకు ఏప్రిలు ౧ నుంటె మార్చి ౩౧ వరకు సంవత్సరము లెక్కయగును ఇండియా ఎగుమతులకు జనవరి ౧ నుండి డిసెంబరు ౩౧ వరకు సంవత్సరము

ఒకవేళ సంవత్సరములో యిండియాపై చెప్పినదానికంటె తక్కువపత్తిని ఎగుమతి చేయుచో జపానుపంపుగుడ్డలును పదివేలబేళ్లపత్తి తగ్గినందుకు ౨౦ లక్షల గజముల గుడ్డ లెక్కన తక్కువచేయబడును ఇండియాపత్తి ఎగుమతి ఎక్కువగుచో జపాను ప్రతి పదివేలబేళ్లకు ౧౫ లక్షల గజముల గుడ్డ లెక్కన ౪౦ కోట్ల గజములు దాటకుండ అదనముగా గుడ్డ నెగుమతి చేయవచ్చును సంవత్సరములో ప్రత్తి ఎగుమతి ౧౫ లక్షల బేళ్లకు మించుచో ఎక్కువైనది మరిసంవత్సరపు లెక్కలలో చేర్చబడును

గుడ్డలుకాని పత్తికాని ఒకసారి ఎగుమతిచేయబడినదే మరియొకసారి ఎగుమతి చేయపడుపక్షమున అదిగుమతి మొత్తము దిగుమతి మొత్తమునుండి తీసివేయబడును జపాను దిగుమతిచేయు గుడ్డలలో నూటికి ౪౫ వంతులు కోరా ౩౪ వంతులు రంగుగుడ్డలు ౧౩ వంతులు చలువగుడ్డలు ౧౩ వంతులు కోరాఅంచులుగలవి వుండును ఒక రకములో దిగుమతులు హెచ్చుచో మరియొక రకములో తగ్గి మొత్తము నిర్ణీతసంఖ్య దాటబడదు

సుంకము జపానునుండి వచ్చు గుడ్డలపై నూటికి ౫౦ వంతున వుండును

పత్తిధర హెచ్చుట

ఈ ఒడంబడిక వలన ఇండియా జపానుల పత్తిగుడ్డల వ్యాపారము ఎంత హెచ్చునని ఇంకను అంచనాలు వేయబడలేదు కాని ఈ ఒడంబడిక కుదిరినదను వార్త వ్యాపింపగానే పత్తి ధర పెరుగుచున్నది ఒడంబడిక వలన జపానువారికిని భారతదేశమువారికినిగూడ లాభము కలుగునని వర్తకులు తలచుచున్నారు కాటన్ బ్రోకరుల సంఘాధ్యక్షుడగు జటీన్ దాస్ దోసాభాయిగారు ఈ ఒడంబడిక పత్తిపండించువారికి లాభకరమని తలచుచున్నారు. ఇప్పుడు జపానువారు కొంతకాలముల గుడ్డను ఎగుమతి చేయుటకనియు, అంతే ఇండియానుండి ౧౦౨౫ లక్షల బేళ్లపత్తిని కొనకతప్పదనియు, భారతదేశములో పండు పత్తిలో మూడవవంతు వినియోగము గలదనియు ఇకముందు భారతదేశపుపత్తి అమెరికాదేశపు పత్తి వంటి తక్కువధరకు అమ్మబడునను భయముండదనియు దోసాభాయిగారు అనుచున్నారు

నిజాంప్రభుత్వము వారు ... విద్యార్థులలో ఇంటర్మీడియట్ ... కాలేజి ... డి. ఏ. గారిని ప్రతినిధిగా పంపుచున్నారు.

స్థానిక వార్తలు

స్వామి శ్రద్ధానందుని సాంవత్సరికము

స్థానిక ఆర్యసమాజమువారు నెరవేర్చుట

స్వామి శ్రద్ధానందుని సాంవత్సరికములో మొదటి కార్యక్రమము ౧౯౩౩ డిసెంబరు ౨౩ వ తేది శుక్రవారము నాడు ప్రారంభమయ్యెను. సాయంకాల మారుగంటలకు ౧౦ ఏండ్ల వయసుగల బాలికలు శకుంతలాదేవి, ఇందుమతీదేవి పాటలపాడిరి. బేగంపేట కన్యాగురుకులముయొక్క విద్యార్థినులు మధురసపూరితముగ పాటలుపాడిరి. ఇట్లు ప్రార్థన జరిగినతరువాత పండిత లక్ష్మీశంకర మిశ్రుడు మానవజీవిత రహస్యముగూర్చిన కొన్ని వేదమంత్రములను పఠించిరి. అంతట కన్యాగురుకులమునకు సంబంధించిన పండితమోహనశంకరుగారు ఆసంసకు ద్రవ్యసహాయము గోరిరి.

తరువాత పార్శకసిద్ధాన్తానందులగారు శ్రద్ధానందస్వామియొక్క గుణగణములను ప్రశంసించుచు దీర్ఘోపన్యాసమిచ్చిరి. ఆర్యసమాజముయొక్క లక్షణము పౌరుషమని చెప్పిరి. ఆట్టి పౌరుషము స్వామి దయానంద సరస్వతిగారును, స్వామి శ్రద్ధానందుగారును శ్రమపడి సంపాదించినది. శ్రద్ధానందుడు కంటెన దయానందుడు. శ్రద్ధానందుడు స్థాపించిన గురుకులము యిప్పుడు ఆర్యసమాజ ప్రచారమునకు మూలాధారమై యున్నది. ఆర్యసమాజ ప్రచారము గురుకుల పట్టభద్రులు చేయుచున్నారుకాని నేటి పాఠశాలలయొక్కగాని, కళాశాలలయొక్కగాని విద్యార్థులు చేయుటలేదు

శ్రద్ధానందుడు క్షత్రియవంశములో పుట్టెను. కానిపండితుల మార్పుప్రకారము మన ఆచారములను గూడ మార్చుకొనవలెనని బోధించిన శ్రద్ధానందుడు శాంతి నెలకొనియున్న బ్రిటిషు పరిపాలనలో క్షత్రియ పౌరుషమున కవసరము లేదని బ్రాహ్మణుడయ్యెను. కాలమునుబట్టి ఆచారముల మార్చుకొనవలసి యున్నదనిదయానందుడును రెండుపర్యాయములు బోధించెను. దయానందుడు హిందూమతమును శతాబ్దముల కాలమునుండి యుండిన స్తబ్ధత్వమునుండి లేపి జయముగాంచినతరువాత ఒకప్పుడు హిందువుగాని యొకడు మహేబ్రిటిషు రాజ్యమునకు ముందున్నచో మిమ్ములనుచంపి ప్రచారమును బోధించియుండెడివాడు అని చెప్పెను. దయానందుని డంపుకు బ్రిటిషు రాజ్యములోను వచ్చినచో నేను దయానందునిగాగాక శివాజీగా వచ్చియుందునని చెప్పెను. మరియొకప్పుడు తుంటరి పండితుడొకడు దయానందునితో వివాదమునకై వచ్చి వాదములో కోపమునుజూపెను. అప్పుడు స్వామిగారు మీకు శాస్త్రార్థము గావలెనా? శస్త్రార్థము గావలెనా? అని అడుగుచు తన కంటికి పిడుగువలె చెప్పెను. కావున దయానందుని జీవితమందలి యీ గొప్పవిషయములకల్లను శ్రద్ధానందుని వర్తాంత స్వీకారమువల్లను గ్రహింపవలసినదేమనగా మన ప్రపంచశాంతియుతముగా రాష్ట్రము నడుపుటకు మనము ఆలోచించియుండవలెను. అట్లుగాక దనశత్రువు తగవులాటకు వచ్చుచో మనము మాయన సిద్ధముగా యుండవలెను. ఇందుకు శరీరబలము మాత్రము చాలదు. ఎంత శరీరబలమున్నను బుద్ధిబలము లేని ఏనుగు మనిషికి లొంగిపోవునుగదా! కాబట్టి బుద్ధిబలమును అవసరము.

ప్రతివానికిని స్వామి శ్రద్ధానందునికివలె ఏదో ఒకమతసిద్ధాంతము నందు నిష్ఠయుండ్డ అవసరము. అట్లే ప్రతివానికిని జీవితములో తాను నెరవేర్చవలసిన కార్యమేదో యుండవలెను. స్వామి శ్రద్ధానందుడు నిస్సహాయస్థితి నెరవేర్చుట కని స్వతంత్రజీవనమునకై దాయనిచ్చి ఢిల్లీలో నుండెను, అటులే ప్రతివారును స్వతంత్రజీవులై యుండవలెను. అయినను ధనాశచే దాసజీవనము చేయవలెను. మానవసేవ లేక కాలము గడపరాదు. స్వామి శ్రద్ధానందునివలె ప్రతివారును ప్రపంచమును త్యజించి సన్యాసియగుట సాధ్యము కాకపోయినను సంసారమునుండియే ప్రపంచసేవ చేయవచ్చును. గురుకులము వేదవిజ్ఞానమును వెదజల్లుటకై స్థాపింపబడెను. వేదము సర్వశాస్త్రములకు సర్వవిజ్ఞానములకు మూలము కావున ప్రతివారును వేదముగూర్చి కొంచెమైనను నేర్చుకొనవలెను.

తరువాత పాటలు పాడబడెను. ... సమాజ అధ్యక్షులైన రాజబహదూర్ బి. వి. ఎల్. ఎస్. గారు సభలకు వచ్చిన వారికి కృతజ్ఞతలు ... వచ్చిన సభికులకు ... ఓంకారముతో సభ ముగిసెను.

శాకపోకలు

ఇండియా శాసనసభ (లెజిస్లేటివ్ అసెంబ్లీ)లో సుప్రసిద్ధసభ్యుడును వాగ్ధోరణిగల న్యాయవాదులలో పేరెన్నికగాంచినవారును అగు డాక్టర్ సర్ హరిసింగ్ గౌర్ గారు ౧౯౩౪ జనవరి ౩ వ తేది జరుపబడు సౌఫరిఫ్ పేట న్యాయవాదవిషయమున హైదరాబాదుకు వచ్చినారు.

ఇండియా శాసనసభలో అస్పృశ్యతా నివారణకు సంబంధించిన రెండుబిల్లులను ప్రవేశపెట్టినపేరు సంపాదించిన సి. యస్. రంగయ్యరు ౧౯౩౩ డిసెంబరు ౨౮ వ తేది గ్రాండుట్రంకు యక్స్ప్రెసులో ప్రయాణమై హైదరాబాదుకు వచ్చి రి. అసెంబ్లీలో వీరు కేంద్రప్రతినిధి పార్టీనాయకులు సెంటర్ పార్టీ నాయకుడగు రాజాబహదూర్ జి. కృష్ణమాచారియర్ గారును ఇప్పటికే యున్నారు రంగయ్యగారు వారితోకూడా నే యున్నారు. జనవరి రెండుపక్షముల నాయకులు ఇక్కడ కలియుటవలన ఆరెండుపక్షములు కలియవచ్చునని ఊహింపబడుచున్నది. ఈ జనవరి ౨౩ వ తేది ఢిల్లీలో ... క్రొత్తగా ఆదాయవ్యయముల అంచనాలను చర్చించుటకై సమావేశ మగువంతవరకు వారిరువురును హైదరాబాదులో నుందురు అని ఒకవిలేఖరి ఒకతెలుగు పత్రికకు తెల్పుచున్నారు

మోటారు ప్రమాదముచే మరణము

పోయిన బుధవారము సాయంకాలము సికింద్రాబాదు పీనుగులమల్లన్న దేవాలయము కడ సమీపమున రెండుమోటారు కారులు కలిసియుండ [illegible] జరిగెను. అక్కడ [illegible] పిల్లవాడు వారి [illegible] సికింద్రాబాదుకు పోవు మోటారులోనికి యొకటి ఆపిల్ల ఎక్కను ప్రయత్నించగా పోయెను. తలపుకు చాలదెబ్బ తగిలెను. వెంటనే అచటనుండిన పోలీసు కానిస్టేబిలు పిల్లను కె. ఇ. యం. ఆస్పత్రికి గొంపోయెను. కాని రాత్రి ఆపిల్ల చనిపోయెను. కాని రాత్రి ఆపిల్ల చనిపోయెను. విచారణ జరిపినపిమ్మట పిల్లదెబ్బను ఎవరును కారకులుగారని తీర్మానింపబడెను.

ప్రమాదము

(ఒక విలేఖరి)

సికింద్రాబాదు ౨౧-౧-౩౬

చిన్నటిరోడ్డున పాత జైలుఖానావద్ద ఒకడు వెంకడను సేవాడు చెట్టుఎక్కి వేపపుల్ల తెంపుచుండగా కాలుజారెను. అంతలో వాడు అచ్చటయున్న ఎలక్ట్రిసితారు పట్టుకొనెనట. వానికి తక్షణమే మూర్ఛవచ్చినది. యెవరో కాలికర్రతగిలించినారట, వాడు అచ్చటి జంకుశీదుపైని పడినాడు. తక్షణమే ఆసుపత్రిలో చేర్చినారు. ఈదినము వెంకడుని సమాచారం వి చారించగా బాగుమన్నట్లు తెలిసినది. ఈసంగతి వానిచు జమాని చెప్పినాడు.

సాధ్యా సాధ్యగ్రహ నివారణ

యంత్రతావేజు

కాశీ మొదలగు దివ్యక్షేత్రములయందు నివసించి పండిత మదనమోహన మాలవ్యాగారిచేతను, వారి విశ్వవిద్యాలయమున పెక్కుమంది పండితవర్యులచే పూజింపబడి మహామహోపాధ్యాయులచేతను, ధర్మశాస్త్ర తర్క మీమాంస. వ్యాకరణ, వేదాంతశాస్త్ర పండితులచే యోగ్యతాపత్రముల నుబడసి. మంత్రశాస్త్రము నందును. బ్రహ్మవిద్యయందును, ఆత్మవిద్యోపాసన, గాయత్రి ఉపాసనసిద్ధి, ప్రాణాయామాదియోగములయందు నిపుణతవహించి ముముక్షువుల కత్యంత ఉపకారియగు అజపా పరబ్రహ్మ గాయత్రీ మంత్రవిధానము ను ప్రకటించుట కొరకు వచ్చియున్నారు.

ఇరా:—వారు ప్రతినిత్యము ఉదయము ౮ గంటలకు హైద్రాబాద్ ఇస్మామియా బజారులోనున్న శేవక్ దాస్ మందిరములో నుండు గ్రహచారము గాలనివారలకును, గ్రహపీడనివారణకును [illegible] యంత్రము నుచితముగా ఇచ్చెదరు. ఈ జనవరినెల [illegible] తేదీవరకు వుందురు. గాన త్వరపడుడు.

గాంధిమహాత్ముని సంచారము

మహాత్ముడు జనవరి ౧ వ తేది [illegible] చేరినపుడు వా రికి అపూర్వమైన స్వాగతమీయబడెను. వారు మేళతాళము లతో ఊరేగింపబడెను, నగరిక బహిరంగసభలో మహన్య [illegible] హరిజనులను [illegible] హిందువులకు బోధించిరి. [illegible] హరిజనులమంత్రము కూడారాయము వారడిగిరి. తిరుపతి నుండి మహాత్ముడు కడపకు పోయెను, కడపకు పోవునపుడు మార్గమధ్యమునను ఉండెను స్టేషనులలో వారికి ధనము పుష్ప ములు అపరిమితముగా సమర్పింపబడెను. వారు కడప చేరిన వెంటనే గొప్ప స్వాగత మొసంగబడెను. కడపలో మహాత్ముడు జిల్లాబోర్డు అధ్యక్షునింట బసచేసెను.

హిందూపురములో సంచారముతో మహాత్మునికి ఆంధ్రదేశ సంచారము ముగిసెను. వారు జనవరి ౭వ తేది మైసూరు రాష్ట్రమున ప్రవేశించిరి. హిందూపురము వదలుటకు ముందు మహాత్ముడు ఆంధ్రులు తనకొరకు ఎక్కువగా గౌరవించి ఎక్కువసహాయము చేసినందుకు కృతజ్ఞతను తెలిపెను. ఆంధ్రదేశములో ఇప్పటికి వసూలైన మొత్తము ద్రవ్యము రూ ౬౧౦౦౦ లు, ఇంకను పెట్టుబడిపనులకొరకు వగలగా మిగులునదియు, మరియు కొందరి వాగ్దానములును—వీటివలన రూ ౮౦౦౦ లు రావచ్చునని మహాత్ముడు తెలిపెను.

మహాత్ముడు జనవరి ౭ వ తేది ఉదయము ౭ గం. ౧౫ ని. లకు మైసూరు సంస్థానములో ప్రవేశించెను. కోలారుజిల్లా కొల్లపురము. తుంకూరులలో గాంధిగారికి స్వాగతము ఘనమైయుండెను. తుంకూరులో వారు బ్రహ్మాండమైన సభలో ఉపన్యసించిరి. తరువాత మహాత్ముడు తాల్కూకులు, గ్రామములను పోయి ఘనస్వాగతములు నందిహరిజనులకు విరాళములనుకూడ పొందిరి.

సాయంకాలము ౫ గంటలకు మహాత్ముడు బెంగళూరుచేరెను. అచట అఖలభారత ఖాదీ సంఘపు శాఖయొక్క ప్రారంభోత్సవము జరిపిరి, కంటోన్మెంటులో స్త్రీలసభలో నుపన్యసించిరి. స్త్రీలకు సౌమ్యతప్ప మరియేసొత్తుగాని లేదు గనుక ఆవస్త్రములు హరిజనోద్ధరణకై ఇచ్చివేయవలసినదని బోధించిరి.

ఇదంతయు నిట్లుండగా మహాత్మునికి విశ్రాంతిలేక అలసియుండినను వారు ౧౫ రోజులనుండి తిను దిగ్విజయమై భోజనము మానియున్న మస్తు అను కొంగ్రెసు వాలంటీరును జూచుటకు వెళ్లిరి.

గాంధిగారును వారి అనుచరులును జనవరి ౭ వ తేది రాత్రి మైసూరుకు మోటరులలో వెళ్లిరి.

పాపన్న పేట సంస్థాన వ్యవహారము

సర్ హారిసింగ్ గౌర్ గారి వాదము

౧ ఇస్ఫందార్ ౧౩౪౩ ఫ॥ నాడు బాబేహుకుమత్ లో పి. డబ్ల్యు. డి శాఖామంత్రియగు నవాబ్ అఖిల్ జంగ్ బహదరుగారును, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులగు నవాబ్ మిర్జాయార్ జంగు బహదరుగారును జుడిషియల్ కమిటీగా పాపన్నపేట సంస్థాన వ్యవహారమును విచారించిరి.

ఈసంస్థానము మెదకు జిల్లాలోనున్నది. ఇది గద్వాల, వనపర్తి సంస్థానములతో తులదూగుచు, నిజాం రాష్ట్రము లోని ప్రాచీనతమములగు సంస్థానములలో నొకటియై యొప్పుచున్నది. ఈసంస్థానమునకు ఎవరువారసు అనువిషయమున వివాదము, ఆసంస్థాన పతియగు రాజాసి ర్నారెడ్డి మరణించిన ది మొదలుకొని జరుగుచున్నది. రాజా సి ర్నారెడ్డికి ఔరసపుత్రుడెవరును లేనందున వారి భార్యయగు రాణి లక్ష్మమ్మకును కూతురగు రాణి శంకరమ్మకును వారసత్వముగూర్చి విషయమై వివాదమేర్పడెను. రాణిలక్ష్మమ్మ నిజాం ప్రభుత్వము వారికి వారసత్వము తనకు దయచేయవలసినదనియు, తన అత్త వారసురాలుగా నుండుటకు భరించి, దత్తు తీసుకొనుటకు తనకనుమతి నియ్యవలసినదనియు దరఖాస్తు పెట్టెను. ప్రభుత్వపు భూస్వామ్యనాయ శాఖవారు రాణిశంకరమ్మను వారసురాలుగ నుండవలసినదని తీర్మానించిరి. మ. ఘ. మ్న. పూర్వపు నిజాం ప్రభువుగారును ఈ యభిప్రాయముతో ఏకీభవించి సంస్థానమునకు రాణీ శంకరమ్మను వారసురాలుగా చేయుటకు ఒకషరతుపై అనుమతించిరి. ఆమె ప్రభుత్వమువారి అంగీకారముతో వివాహము జేసుకొన్న భర్తవలన కలుగుపుత్రుడే ఆమెతరువాత వారసుడగును. ఇట్లుగా రాణిలక్ష్మమ్మయు, కోర్టు ఆఫ్ వార్డ్సున్ను శంకరమ్మకు మైనరుపోషణకర్తగా నేర్పరుపబడిరి. శంకరమ్మకు ప్రభువుగారి యిష్టప్రకారము వివాహము జరిగెను. కాని ఆమెభర్త రాజా ప్రతాపరెడ్డి బిడ్డలులేకయే చనిపోయెను. మరల వారికి సంతు విచారమేర్పడెను. ఇరువురును దత్తస్వీకారమునకై అనుమతి కోరిరి. ప్రభువుగారు దానికి అనుమతిచ్చిరి. రాణిశంకరమ్మ తన భర్త సోదరపుత్రుని దత్తు తీసుకొనగోరి యుండెను. రాణిలక్ష్మమ్మ కది యిష్టములేదు. తుదకు ఏకొసమాధాన మార్గము నకు వచ్చుటకై శంకరమ్మ తనతల్లియే దత్తస్వీకారము చేసికొనుటను అంగీకరించెను. లక్ష్మమ్మగారు మెచ్చుకొన్నవానిని దత్తు తీసుకొనుటు తనకు సమ్మతమని షరతు చెప్పెను. లక్ష్మమ్మగారు కూడిన ఒకకమిటీ నిజామాబాదు జిల్లాలో ఒక పటేలుపుత్రుని పసందుచేసెను. ఆదే ప్రకారము దత్తస్వీకారమయ్యెను. ఇపుడు రాణిశంకరమ్మ అనునదేమన్నగా తనయిష్టముతో ఆ దత్తస్వీకారము జరుగలేదని. అంతేగాక ఎవరికి దత్తస్వీకారమునకు మొదటి హక్కు అనువిషయమున యిప్పుడు వాదము. ఆవాదము అతియాత్ శాఖ నాజిం సా॥ గారి యొనుటికివచ్చెను. రెండుపక్షముల వాదములును పూర్తియైన పిమ్మట నాజిం సా॥ గారు తల్లికే మొదటిహక్కు అని తీర్పు చెప్పిరి.

వింతలు విశేషములు

పురుషుడు లేడీడాక్టరుగా పనిచేయుట

[illegible]

నపుంసకుని జేయుటకు కోర్టువారి ఆజ్ఞ

[illegible]

చావనున్న యువతికి పెండ్లి

[illegible]

రెండుతలల పిచ్చుక

[illegible]

౭౦ పెండ్లిచేసుకొన్న యువకుడు

[illegible]

సముద్రానాదావు

[illegible]

ఇంటియందలి ౬౦ ...

[illegible]

కోతివంటి బిడ్డపుట్టుట

[illegible]

ఆ పేరు నిద్రించనివాడు

[illegible]

కోతులను కన్న స్త్రీ

[illegible]

మలద్వారమున కలిసియున్న రెండుజంటదూడలు

[illegible]

జేబుపొట్లతో డబ్బుదోచుకుట

[illegible]

అంగుళంపొడుగుకల ౧౦ పౌనులు

[illegible]

మైసూరులో మద్యపానము తగ్గుచుండుట

౧౯౩౨ — ౧౯౩౩ వ సంవత్సరమునకు మైసూరు సంస్థాన ప్రభుత్వమందలి అబ్కారీశాఖయొక్క సాంవత్సరిక నివేదిక ప్రకటింపబడినది అందులో మద్యమును విక్రయించుటకుగాను అనుమతిపొందు షాపుల సంఖ్య మైసూరురాష్ట్రములో తయారుచేయబడు దేశీయమద్యమున్ను మరియు మద్యమును త్రాగువారి సంఖ్యయు చాలా తగ్గిపోయినట్లు కనబడుచున్నది లైసెన్సు పొందిన అంగళ్లసంఖ్య ౨౧౫౩ నుండి ౨౧౩౨ వరకు తగ్గినది

రేవామహారాజు స్వయముగా దున్నుట

రేవాసంస్థానము మధ్యరాష్ట్రములో జేరినది సంస్థానమందు హాలవాహులు, అనగా నాగలిచేతబట్టుకొని దున్నువారు ఒకవిధముగ నీచముగా చూడబడుచుందురు ఇదిచాలా ప్రాచీనముగా వచ్చుచున్న ఆచారము రేవామహారాజుగారీ దుర్భావ దురాచారమును నశింపజేయుటకై ఈమధ్యకాలము స్వయముగా నాగలిచేతబట్టుకొని పలుపురిమొనట భూమినిదున్ని అట్లుదున్నుటలో నైచ్యమేమియు లేదని తేటపరచెను అంతేగాక మరల యువరాజకుమారుని కాంచ్ఛిదోత్సవము సందర్భమున క్రొత్తసంవత్సరమునుండి 'హాల్వాహి' (హాలవాహిగానుండును) పద్ధతి ఉండకూడదని శాసించుచు కొక ప్రకటనను మహారాజాగారు చేసిరి

దేవాస్ మహారాజు ప్రకటనలో అసత్యము

మహారాజు ఊపవడియుండుట

దేవాస్ సంస్థానములో కొన్ని దేవ సంస్థానములయందు పూర్వముపలె పూజజరుగుటకు క్రొత్త ప్రభుత్వముచే ఆటంకము కలిగింపబడుచున్నదనియు, అందువల్ల మహారాజగారి మనస్సుకు చాలపరితాపము కలిగినదనియు, ఆకారణముచే మహారాజుగారు క్రమక్రమముగ ఆహారము తగ్గించుటకు పూనుకొనిరనియు ఇదివరకు తెలిసిన విషయము

ఇప్పుడు జనవరి ౩ వ తేదినాడు మహారాజుగారి యింటిసర్జను మహారాజును పరీక్షించి ఒక ప్రకటనచేసెరి ఆరోజు ఉపవాసము ఎడవరోజగుటంబట్టి మహారాజుగారు చాలబలహీనులుగ నున్నట్లు తెలుపబడినది అంతేగాక ఆసంస్థానములోని జాగీరుదారులకును రాజకుమారుడగు చాన్ సాహెబు మహారాజుకున మహారాణా సాహెబాకును మైనరు బిడ్డలకును వారివారి యస్టేట్ల ఆదాయమును ౧౯౩౦ జనవరి ౧ వ తేదినుండి సంస్థానపు ఖజానాలో డిపాజిటు వుంచవలెనదిగ ఆజ్ఞలు ఒసగబడినవి డిసెంబరు ౩౧ తేదినాడు చేయుటచే మహారాజుగారి మనస్సుపరితాపము మరికొంత అధికమైనదట మహారాజ కుటుంబము మహారాజుగారి పరిస్థితులనుగూర్చి దీర్ఘమైన తంతి సందేశమును బ్రిటిషుప్రధానమంత్రికి పంపినట్లును తెలియవచ్చినది

దేవాస్ సంస్థాన పరిస్థితుల విషయమై తన ఆందోళనను దెల్పుచు మహారాజుగారు ఈమధ్య ప్రకటించిన సందేశమునుగూర్చి క్రొత్తఢిల్లినుండి ప్రకటన వెలువడినది సంస్థానమునందలి దేవస్థానములలో పూజాపునస్కారములు ఎప్పటివలెనే జరుగుచున్నవనియు వాటితో జోక్యము కల్పించుకొనుటలేదనియు ఆప్రకటనలోయున్నది ఆ దేవస్థానములలో రాజవంశమువారిదగు శ్రీముఖ్యము ఒకటి ఇంకొకటి మహారాజుగారి పూర్వులదగు తుక్రోస్సు మూడవదిఅగు దేవస్థానము దక్కనులో మహారాజుగారి సోదరుని స్వార్జిత ఆస్తిలోనున్నది

అన్యాక్రాంతముల విషయమాలోచనలోనున్నది ఆద్రవ్యసహాయములను సంస్థానాదాయము అనవసరముగా ఖర్చుకాకుండ అపుటకై ఎంతవరకు కోతకోయవలసినది విచారింపబడుచున్నది ఈలోగా సంస్థానముయొక్కయు, అందలి ప్రజలయొక్కయు క్షేమముకొరకు ఎవరియిష్టము వచ్చినట్లు వారుపన్నులు వసూలుచేయుట మంచిదికాదని, వసూలుచేయుటకుగాను సంస్థానముతరపున ప్రత్యేకముగా అధికారులు ఏర్పరచబడినారు

జవహర్లాల్ నెహ్రూగారు రాజ్యతిసంస్థాన ప్రజామహాసభకు క్రిందిసందేశమునంపినారు

ఇండియాలోను ఇంగ్లండులోను ఈమధ్యజరిగినవాటివలన ఇండియా క్షేమమునకు విరుద్ధులైనవారందరు యిండియాప్రజలకు స్వాతంత్ర్యమునుబొత్తిగాలేకుండ చేయుటకు, అదిసాధ్యముకానిచో ఆలస్యముగలభించునట్లుచేయుటకు ఏకమగుచున్నారు వీరు మనస్వాతంత్ర్యోద్యమమును అణగద్రొక్కుటకు యత్నించినారు. ఫెడరలఅధికారమును స్థిరము చేయుట తెల్లపత్రము యత్నించుచున్నది సంస్థానాధిపతుల నిరంకుశత్వమున్ను ప్రభుత్వమువారందుకు తోడ్పడుటయు—ఇంతకంటె వేరుకావలెనా,

ఇండియా స్వతంత్రముగనుండునపుడు ఫెడరేషనుగా నుండవచ్చును అయితే తెల్లపత్రములో సూచింపబడినఫెడరేషనువల్ల స్వాతంత్ర్యము నకు కొద్దిగానైనను సరిపోవునది ఫలింపదనుట నిశ్చయము ఇప్పుడు సూచింపబడినట్టి ఫెడరేషనుయిండియాఅభివృద్ధినిఆపి యిండియాను యిరాకొంతకాలము తాతలకాలమునాట పద్ధతులను సంకెళ్లతో నిర్బంధించుటకై వుద్దేశింపబడినది ఈఫెడరేషను నుండి స్వాతంత్ర్యమునుపొందుటకు ఫెడరేషనుభగ్నము చేయకుండ తప్పించుకొనుట అసాధ్యము కాబట్టి భారతసంస్థానములలోగాని, తక్కినఇండియాలోగాని మనము అందరము స్థితినిస్పష్టముగా గ్రహించి, అటువంటి దొంగఫెడరేషనును ఎంతమాత్రమును అంగీకరింపకుండుట యొక్కటే మనకిప్పుడుకర్తవ్యమనినాకుతోచుచున్నది మనమునంపూర్ణస్వాతంత్ర్యమునుదప్ప మరియొకదానిని కోరరాదు అనగా విదేశీయమగు అధికారము ఏమాత్రముయుండరాదు సంపూర్ణప్రజాప్రభుత్వమేయుండరాదు ఇప్పటి భారతసంస్థానముపద్ధతి సమూలనాశముగానశింపవలెను

ఈసభ సంస్థానరక్షణశాసనము (చిత్తు) భారతసంస్థానములలో యిప్పుడు ప్రజలకు పెట్టబడు బాధమొదలగునటువంటి పేచీముఖ్యవిషయములను చర్చింపగలదు ఇవన్నియు మీకుగొప్పగా కదలకుండు కాని అవన్నియు యిప్పుడు ఉడునట్టిపద్ధలకుఫలితములే కాబట్టే మీరు మీవుద్దేశమును స్పష్టముగాను నిర్భయముగాను నిశ్చయించుకొని తదనుసారముగా మీకార్యక్రమమును నిర్ణయించుకొందురుగాక—







REG. No. H. 45

Reg. No. M. 2185

STAMP

[illegible]blished by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. [illegible] Reddy.